శ్రీసాయినిలయప్రచురణము 23

శ్రీకృష్ణసాయీగీతామృతము



294.592
HAN

ర చ యి త

కీ. శే. శ్రీ బాపట్ల హనుమంతరావుగారు

ప్ర చు ర ణ క ర్త

బాపట్ల వేంకట పార్థసారధి

శ్రీ సాయీ నిలయమ్

చెరువు (P. O.) 522 113

సర్వహక్కులు
ప్రచురణకర్తవి

మొదటి కూర్పు 500 ప్రతులు

కృతి సమర్పణము

శ్రీ సమర్థ సచ్చిదానంద సద్గురు దేవుఁడగు
శ్రీ సాయిబాబా చరణారవిందములకు
అంకితముఁ గావింపఁబడినది.

రచయిత

శాస్త్రగురుబోధలను మఱి స్వానుభవము
కలిమినెద్దాని నరుఁడేడుగడఁగనమ్మ
నదియె శ్రేష్ఠంబుఁ, బరమమౌనదియ, యదె జ
గంబునన్ వాని కవలంబనంబు, సాయి !

మూల్యము 10/-

ముద్రణ :

వి. రామకృష్ణమూర్తి
మేనేజింగ్ డైరక్టర్
వెల్‌కం ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్,
గుంటూరు - 2

శ్రీసాయీనిలయ ప్రచురణము-23

శ్రీకృష్ణసాయీగీతామృతము

సంశయములఁ దీర్చి మదిఁ జంచలతనడఁచి
సకలశుభముల నొడఁగూర్ప జాలు దేవ!
క్షణముక్షణమును మాకు రక్షణము నిచ్చి
కృపను బాలింపగదవె! శ్రీకృష్ణసాయి! (ప్రచురణకర్త)

రచయిత : కీ. శే. బాపట్ల హనుమంతరావు గారు

ప్రచురణకర్త :

బాపట్ల వేంకటపార్థసారథి

శ్రీసాయీనిలయమ్ చెరువు (P.O.) 522113

ఓం శ్రీసాయిసద్గురవేనమః

ప్రార్ధన

కం. సాకారుండవో; లేక ని
రాకారుండవో, మరేమియగుదువో! యెఱుఁగన్
నాకగునె? శిశుఁడ, జడుఁడను,
సాఁకవె! నీకరుణఁబఱపి సాయీనాథా!

కం. సందేహములడఁచవె! నీ
యందున నేకాంతభక్తి నందింపవె! ని
న్నొందేమఱనీకవె! యఘ
సందోహముఁ బాపఁగదవె! సాయీనాథా!

ఆ. వె. చేయఁదగని పనులు చేసితినెన్నియో
చేయఁదగినవానిఁ జేయనైతిఁ
గృపణునైన నాకునిఁక వేఱుగతిలేదు
కరుణఁబఱపి ప్రోఁవగదవె! సాయి!

(రచయిత)

Vidwan E. Muniratnam Naidu

M. A., (Tel)., (Pol. Sci.), (Socialogy)

Headmaster,

SWAMY HIGH SCHOOL

SRIRAMAPURAM Pin : 517 587

ఆముఖము

ఓం సమర్థ సద్గురు శ్రీ సాయినాథాయనమః

వేద వేదాంత సత్కళా విభవములకు,
ఆర్ష ధర్మ సంస్థాపనాధ్యాయములకు,
సకల తీర్థ సన్మంగళ స్నానములకు,
సాయినాథుండె రక్షయై హాయినిడుత !

ఇది నాకొక పరీక్ష. "షిరిడీ సంస్థాన కవి" యను బిరుదు గన్న స్వర్గీయ శ్రీ బాపట్ల హనుమంతురావు గారి కావ్యమునకు అభిప్రాయము వ్రాయగల సమర్థుడనా ? సద్గురు సాయిగీతాలపై అభిప్రాయము వ్రాయగలనా ? నేనెవడను ? స్థూల, సూక్ష్మ శరీరాలతో అన్నిచోట్ల అన్నికాలాలలో ఆదుకొనుచున్న ఆపద్బాంధవుడు శ్రీ సాయిప్రభువు. ఇది నేను వ్రాయునది కాదు. ప్రభువు బలికింపగా నా కరము కదులుచున్నది.

తండ్రి ఋణము తనయుడు శ్రీ బాపట్ల వేంకట పార్థసారధి గారు కావ్య ప్రచురణద్వారా తీర్చుకొనుచున్నారు. ఇరువురి జీవితములు శ్రీ సాయినాథుని సేవకంకితము గావడము పూర్వజన్మ సుకృతమేగాని, అన్యముగాదని దలంతును.

భగవాన్ శ్రీ షిరిడి సాయిబాబా తనజీవిత కాలములో మహాసమాధిజెందు వరకు చెప్పిన అమృత వాక్కులను భగవద్గీతలోని శ్లోకములకు సమన్వయించి తేల్చిన నవనీతమే యీ శ్రీ సాయికృష్ణ

గీతామృతము. ఇందులో గీతోపదేశమునకు, సాయిసందేశమునకు - ఏ మాత్రము తేడా లేనట్లుగా సోదాహరణ పూర్వకముగా వివరణ జూపబడియున్నది. ఈ గ్రంథమును సాయి బంధువులు తప్పక పారాయణము చేయవలయును.

గ్రంథపఠనము జేయునపుడు శ్రీ సాయిభగవానుడు - శ్రీకృష్ణ భగవానుడు - ఇరు పార్శ్వముల అభయహస్తముల జూపుచున్నట్లు - ఆ మార్గములో మనము పయనించునట్లనుభూతి నొందుదుము. అట్టి ప్రేరణ కల్గించునట్లు గ్రంథకర్త జూపిన రచనా విధానము శ్లాఘ్యనీయము. చదువుచున్నంతసేవు శ్రీ సాయినాథుడు సాక్షాత్తు శ్రీకృష్ణ భగవానుడుగా మనముందు విశ్వరూపముతో సాక్షాత్కరించడము ఇందులోని ప్రత్యేకత. ఆధ్యాత్మిక విషయములను, అక్షరరమ్యతతో ఎక్కడను క్లిష్టత లేకుండా శ్రీ సాయివాక్కు హాయిగా వీనుల విందు గావించు గ్రంథకర్త రచనాశైలి పరిపక్వతతో నున్నది.

"నియతం కురు కర్మత్వం - కర్మజ్యాయోహ్యకర్మణః
శరీర యాత్రాపిచతే న ప్రసిద్ధ్యేదకర్మణః ॥"

ఈ శ్లోకభావమును సాయి వాక్కున కన్వయించడములో అద్వైత భావము స్ఫురింపుచున్నది. నీ నియత కర్మలను నలుపుము. కర్మ లేనిచో దేహయాత్ర సాధ్యముకాదు. శ్రీ సాయినాథుడు "ప్రాప్తించిన దానిని స్వీకరింపు" మన్నారు. నిజమే ఫలితము పైదృష్టిగాక ప్రతి ఫలాపేక్షలేని కర్మయేగదా మనుష్యుని ద్వారా మహాత్ములాసించునది. అట్టి అన్వయముతో శ్రీ సాయినాథుని సూక్తిని శ్రీ భగవానుని వాక్కును మనకు ప్రసాదించగా - అది మన వాక్కయినది. అదే ల్లరు ఆచరింపదగినదే.

ఆరాధనకు విలువనిచ్చి - ఆచరణ తగ్గుచున్న నేటి కాలములో నిట్టి గ్రంథపఠనము ఎంతయో ప్రయోజనకారి కాగలదు. "నేనుండ

భయమెందులకు ? అనే అభయమును తరచుగా మననము చేయడమే శ్రీ సాయికృష్ణ గీతాల పరమార్థము.

"ఆయా కర్మఫలముల నీశ్వరార్పణము చేయవలయునని "గ్రంథ కర్త సవినయముగా పాఠకులకు మనవి చేసియున్నారు." అన్యథా శరణం నాస్తి త్వమేవశరణం మమ" - అని మనము శ్రీ సాయి నాథుని ఆశ్రయించి సమస్తము ఆయనకు సమర్పించి నిర్భయముగా నుండవలయునని సందేశము నొసంగుచున్నదీ గ్రంథరాజము.

వివిధ విషయములను భగవద్గీతతో సమన్వయపరచి - అనగా లేనిది సమన్వయపరచడము కాదు - ఉన్న దానినే ఉన్నది ఉన్నట్లుగా "ఏకక్రియాద్వ్యర్థకరీ" అన్న సామెతగా, ఏకవచనములో శ్రీ మద్భగవద్గీతను, శ్రీ సాయీబోధామృతమును మరపురాని విధముగా పాఠకులకు అందించిన పుణ్యమును గ్రంథకర్త సంపాదించుకొన్నాడు.

ఇది సాయిభక్తులను భగవద్గీతపై భక్తిని కల్గించి; గీతాపారాయణులను సాయిబంధువులుగా, భక్తులుగా చేయుచున్నది. వీరి ప్రయత్నమును సఫలీకృతము జేయ నా సాయి పాదారవిందములకు సాష్టాంగనమస్కృతులీ ఆముఖము ద్వారా అందజేసికొనుచున్నాడను.

సాంఖ్యయోగ విభుత్వాది సర్వధర్మ
సగుణ నిర్గుణ తత్త్వార్థ సారమెల్ల
గీత తప్పకుండగ పరికించి చూడ
అన్నియును గూడ శ్రీ సాయి కన్వయించు.

ఓం శ్రీ సాయినాథార్పణమస్తు

ఇట్లు
శ్రీ సాయిబంధు

శ్రీరామపురం
16-3-85

E. మునిరత్నంనాయుడు.

విజ్ఞప్తి

సోదరీ సోదర భక్తులారా !

శ్రీ సమర్థసద్గురు సాయినాథ మహారాజుయొక్క కృపా కటాక్షమున, మీ అందఱ ప్రేమాదరణలతోను, నాపితృదేవులు - కీ॥ శే॥ శ్రీ బాపట్ల హనుమంతరావు గారిచే వారి అవసాన దశయందు రచించిన "శ్రీ కృష్ణసాయిగీతామృతము" అను యీ అధ్యాత్మిక గ్రంథరాజమును శ్రీసాయి నిలయ ప్రచురములు 23వ సుమముగ వెలువరించు మహద్భాగ్యము నాకు కలిగినది. ఇట్లు ధారావాహికగ గ్రంథములను ప్రతి సంవత్సరం ముద్రించి, భక్తకోటికి అందింపజేయుట శ్రీ సాయిబాబావారి అనుగ్రహము, భక్తుల సత్సంకల్ప విశేషము, నాతండ్రిగారి అదృశ్య అభయ ఆశీర్వాదముల ఫలమనుట నిస్సందేహము. గ్రంథముల ముద్రణకు, బాబా సేవాకార్య క్రమముల నిర్వహణకు, వలయు నిధులతోపాటు- శక్తి సామర్థ్యములు- ఉత్సాహము- సహకారము ఎప్పటికప్పుడు వారినుండి నాకు లభించుచున్నవని స్వానుభవమున చెప్పగలను. ఇట్లు పెక్కు సేవలందు శ్రీసాయి ప్రభువు మనలను వినియోగించుకొనుట మన యందఱ సుకృతమే. ఇట్టి భాగ్యమును మనకు బాబా పంచి, మనపై కరుణ కురిపించి, కర్తవ్యమును ముందుంచి, ఆధ్యాత్మిక దశలో మనంసు పురోగమింప చేయు చున్నాడని విశదమగుచున్నది.

"శ్రీకృష్ణ గీతామృతము" లో భగవాన్ శ్రీకృష్ణుడు కురుక్షేత్రమున తన అనుంగు భక్తుడు, బాంధవుడునగు అర్జునునకు బోధించిన విశేషములను, శ్రీసమర్థ సద్గురువు సాయినాథుడు, తాను దేహియై షిరిడీలో నిలచిన కాలములో, తనమ్రోల చేరిన అనుంగు భక్తకోటి సముద్ధరణకై ప్రసంగవశమున, సందర్భాను సారముగ, హృదయమునకు హత్తుకొను సరళమైన, మధురమైన చిన్న చిన్న పలుకులతో బోధ చేసిన శ్రీసాయిబోధామృతము నందలి విశేషములతో పోల్చి యీగ్రంథమును కూర్చి వివరణములు, వ్యాఖ్యలు చేర్చి, యీగ్రంథమును మహత్తరముగ రూపొందించుట జరిగినది.

శ్రీకృష్ణుని ముఖోద్గతమైన గీతలను శ్రీ సాయిప్రభుని ముఖోద్గతమైన ప్రవచనములను పోల్చుటలో నాతండ్రిగారు చేసిన ప్రయోగము ప్రశంసనీయమగును. ఈ గ్రంథము మనకు రెండు విశేషాంశములను బయల్పరచుచున్నది. అవి- శ్రీకృష్ణుడు పలికిన భావము- శ్రీసాయి సద్గురువు ఉచ్చరించిన బోధయు నొక్కటియే అని- ఇట్లు

యిరువురిబోధల సారమొక్కటియే యని తెలిపి శ్రీకృష్ణభగవానునకు శ్రీసాయిసద్గురువునకు అభేదత్వమును క్రియాత్మకముగ, అర్ధవంతముగ, సాదృశ్యముగ చాటుటయునై యున్నవి. ద్వాపరమున తన లీలలు చూపిన శ్రీకృష్ణ పరమాత్మయు- ఈ కలియుగమున భక్తజనులను, ఆర్తులను పాలించుచున్న సద్గురువు శ్రీసాయినాథుడు నొక్కరేకాని వేరు వేరు కాదు- అష్టభార్యాసమేతుడై, అష్టభోగములనుభవించిన ఆ పీతాంబరుడే, మసీదులో కటికనేలపై పవళించిన యీపేద ఫకీరు. ద్వంద్వాతీతుడు, నగు యీసౌజన్య సాధుమూర్తియే, ఆ16వేల గోపికల ప్రియుడు, మానసచోరుడు. రూప, నామ, క్రియా, గుణ విశేషములు బయటకు భిన్నములుగ పొడసూపినను, వారి అంతర్గత శక్తి. స్వరూప, స్వభావములు ఒక్కటియే. అందులకే భగవద్గీతలలో "నాకును - పరిపూర్ణ జ్ఞానులకును భేదము లేదు" అని పరమాత్మ విశదపరచినాడు అటులనే "పండరీపురమున పాండురంగడను నేనే" అనిబాబా తన భక్తునకు నిరూపించెను. నా తండ్రిగారి స్వానుభవమునకూడ యిట్టి సంఘటనయే జరిగెను. వారుమొదట శ్రీకృష్ణభగవానుని తన యిష్ట దైవముగ నిర్ణయించుకొని, 21 వ యేటనే భగవద్గీతను అనువదించిరి. 1944 సంవత్సరము వరకు శ్రీకృష్ణునే ఆరాధించుచూ గ్రంథరచనలు చేసిరి. 27-12-1944న తెల్లవారుఝామున దివ్యస్వప్నము పొడమి, ఒక కాషాయాంబరధారి కనుపించెను. వారికి పాదాభివందనము చేసిరి. "నీవేమిగ్రంథములు రచించుచుంటివి? "అని ఆస్వామి తండ్రిని ప్రశ్నించిరి. వారు సమాధానమిచ్చిరి. తదుపరి అసాధుసత్పురుషుడు "వాటినట్లుండనిమ్ము. వీనిని.........రచించుము" అని ఒకపుస్తకము నీయబోయెను. కృష్ణునేగొలుచుచున్న నాతండ్రి ఆసాధువుతో "కానీ........" అని సంశయాత్మతో పలుక, నాతండ్రిగారి అంతర్గత అనుమానమును గ్రహించిన ఆసాధుపుంగవుడు తన రూపమును కృష్ణునిగ, రామునిగ, హనుమగ, దత్తాత్రేయ స్వామిగ, శంకరునిగ మార్చి మార్చి చూపి, మరల మొదటి సాధురూపమును చూపెను. వెంటనే నాతండ్రి వారికి సాష్టాంగ నమస్కారముసలుప, ఆ స్వామిఆశీర్వదించి అదృశ్యులైరి. నాతండ్రిగారు వుదయమునలేచి, స్వప్న వృత్తాంతమునకు అచ్చెరువనొంది, కాలకృత్యములు తీర్చుకొని కూర్చున్న సమయమున శ్రీషిర్డీసాయీ ప్రభుని అనన్య భక్తుడు, శ్రీసాయీ వ్యాస బిరుదాంకితులునగు శ్రీ శ్రీ శ్రీ బి. వి. నరసింహ స్వామిగారు దగ్గరనున్న పట్టణమునకు విచ్చేసి, నాతండ్రిగార్ని పిలిపించుకొని, బాబా చిత్తరువును, కొన్ని గ్రంథములను బహూకరించిఅనువదించుమనిఆశీర్వదించుట జరిగెను. రాత్రి స్వప్నమున కాంచిన సాధుమూర్తి, ఆచిత్తరువులోని రూపము నొక్కటిగ గ్రహించి ఆనందాస్రువులు రాల్చి, ఆదినమునుండి శ్రీసాయీభగవానుని

తన ఆరాధ్యదైవముగ యెన్నుకొని ఎన్నియో గ్రంథములు రచించిన విషయము యిదివరలోనే ప్రకటించుటయు జరిగినది. అందువలన శ్రీకృష్ణ సాయీప్రభులలో యెవరిని పూజించినను, ఎవరిబోధల ననుసరించినను ఫలితమొక్కటియేనన సత్యమును నిరూపించుచు దీనికి "శ్రీకృష్ణసాయీ గీతామృతము" అను నామమిడుట జరిగినది.

ఇక ఈ గ్రంథము నందలి అంశములను గురించివిశ్లేషణ చేసినచో గీతలోని 18అధ్యాయములను విడివిడిగా పేర్కొనుచూ, ఆయా అధ్యాయములలో ప్రముఖముగా ఉద్బోధించిన అంశములను ఉల్లేఖించి, తదనుగుణముగా బాబా భక్తులకు చేసిన బోధలను ఏ భాగమునకు ఆ భాగమును సారూప్యపరచి వివరించుట జరిగినది. శ్రీకృష్ణభగవానుడు కృపణుడైన అర్జునునకు గీతల ద్వారా కర్తవ్య బోధను చేసినాడు. కురుక్షేత్రమున తన విధ్యుక్త ధర్మమైన యుద్ధమును మమకారముతో బంధు ప్రీతితో, విస్మరించి, తాను యుద్ధరంగమునుండి వైతొలగుటయే ధర్మమని, అదియే అందరకు శ్రేయస్కరమని, శత్రువధహింసాత్మకము, అధర్మమని పరధర్మమును స్వధర్మముగ, స్వధర్మము పరధర్మముగ భగవానునికి వివరించినపుడు, భగవానుడు చేసిన యీ కర్తవ్యబోధ - షిరిడీవాసుడు తన ఆశ్రితుల స్వార్థబుద్ధిని, ద్వేషభావములను, అహంకార అజ్ఞానములను తొలగించి, వాని స్థానములో సేవాతత్వము- ప్రేమ తత్వము- విజ్ఞానతత్వము చేర్చుటకు చేసిన బోధలును ఒకే పద్ధతిలో భక్తులకు దర్శన మిచ్చుట యీ గ్రంథమున చూడగలము. కృష్ణభగవానుడు గీతలలో కర్మను విస్మరించరాదని, కర్మత్యాగముకంటె కర్మఫలత్యాగమే శ్రేయమనీ, కర్మషట్కమైన మొదట ఆరు అధ్యాయములలో తెలిపిరి. అట్లే బాబా భక్తులను కర్మసన్న్యాసము చేయుమని ఎక్కడను చెప్పలేదు. సంసారములో వుంటూ సంసారమునకు అంటకుండా ఎట్లు జీవించాలి, కర్మయోగము నేవిధంగా అనుష్ఠించాలి అనువిషయములు ఆచరణ ద్వారా బోధల ద్వారా తెలిపిరి. భక్తిషట్కమైన ఆరు అధ్యాయములలో శ్రీకృష్ణుడు తనయందు నిశ్చల భక్తిని సలుపువారు తనకెంతో యిష్టులని, వారే ఉత్తమ యోగులనీ, తనయందు అనన్యభక్తి కలిగినవారి యోగ క్షేమములు తానే నిర్వహింతునని ప్రతిజ్ఞాపూర్వకముగ పలికిరి. అట్లే సాయి బాబా 'సాయి' అను నామమును ఉచ్చరించుచు, తనబోధలను ఆచరించు సద్భక్తునకు తాను సదా ఋణపడి యుందునని, అతని సర్వభారములు తానే వహింతునని, వాని పాపభారములను, జన్మపరంపరలను తొలగింతునని, కప్పకాలికి దారంకట్టిలాగినట్లు, అతని చివరకంటా నడిపించి, గమ్యానికి చేరుస్తానని తనబోధలద్వారా పలికినాడు. చివర ఆరు అధ్యాయ

మూలైన జ్ఞాన షట్కములో జ్ఞానము-జ్ఞేయము, వర్ణనచేస్తూ ఏది ఆత్మయో ఏది అనాత్మయో, ఏదిజ్ఞానమో-ఏది అజ్ఞానమో, ఏది సత్ పదార్థమో - ఏది అసత్ పదార్థమో, ఏది ఉత్తమగుణమో- ఏది నీచగుణమో, ఏది దైవసంపదయో- ఏది అసుర సంపదయో, ఏది కోరతగినదో - ఏది త్యజింపదగినదో, తదాదిగాగల వివరణము చేస్తూ సత్యమైన మూలపదార్థమును భక్తువ తెలుకపరచినాడు శ్రీకృష్ణపరమాత్మ. అదే రీతిగా పరిపూర్ణ జ్ఞానస్వరూపుడైన శ్రీ షిరిడీభగవానుడు ఆశ్రితులలోని అజ్ఞానాంధకారమును అంతమొందించుటకు, వారిలో ఆత్మజ్ఞానము నెలకొల్పుటకు, అజ్ఞాన మార్గమును - అపమార్గమును వారివారి జీవితపథములలో వేలెత్తిచూపి, వారిని సరి అయిన పథమున నడిపిరి. ముల్లును ముల్లుతోనే తీసిన విధమున వారియందలి అజ్ఞానమును తొలగించుటకు అజ్ఞానమునే ప్రబోధించి, తద్వారా ఆత్మజ్ఞానముపై కప్పబడిన అజ్ఞాన ఆచ్ఛాదనమును తొలగించి, హృదయమున జ్ఞానజ్యోతిని వెలిగించి, ఆత్మానందము నెలకొల్పి, బాబా మూల సచ్చిదానంద జ్యోతి స్థంభముగ నిలిచినారు.

ఆ విధముగ శ్రీకృష్ణుడు కర్మభక్తి జ్ఞానములను క్రమముగ బోధించి, మొదట నిష్కామకర్మను - తద్వారా అనన్యభక్తిని-తద్వారా ఆత్మజ్ఞానమును సాధకుడైనజీవి క్రమముగ సాధించవలెనని చేసిన కర్తవ్యబోధ యీ ప్రపంచమున సత్యమార్గము, ధర్మమార్గమును గానక కుందుచున్న అనేక మందికి కృపణులకు ఎఱుకపరచెను. అటులనే శ్రీ సాయినాధుడు కర్తవ్యబోధను -తన భక్తులకు ఆశ్రితులకు, ఆర్తులకు, తన ఆశ్చర్యకర చర్యల ద్వారా, చిన్న మాటలద్వారా తెలిపిరి. ఎవరెంతదనుక పయనింపగలరో వారి నంతవరకూ నడిపించుచూ, వారి ఆత్మాభ్యున్నతికి విశేషముగ తోడ్పడిరి,

శ్రీమద్భగవద్గీతయందు 18 అధ్యాయములు యీ గ్రంధమున 17 భాగములుగ పేర్కొనబడెను. అర్జున విషాదయోగము - సాంఖ్యయోగము (1 మరియు 2) ఒకే భాగముగ వివరించుట జరిగినది. ప్రతి భాగమున మొదట గీతబోధ-తదుపరి సాయి గీత పిమ్మట రెంటియొక్క ఏకత్వ నిరూపణ వివరణము క్రమముగ పేర్కొనుట జరిగినది. ఈ గ్రంధమును పఠించుటకు. 843 సూక్తులు గల శ్రీ సాయినాధ బోధా

మృతము - శ్రీ భగవద్గీత యీ రెండును సోదర భక్తులు దగ్గర వుంచుకొని సమన్వయము చేసుకొనుట ముఖ్యము.

ఈ గ్రంథమును వెలువరించుటకు తోడ్పడిన సోదర సోదరీ భక్తులకు, పోషకులకు, ఈ గ్రంథమునకు అవుసరమగు బ్లాకులు-టైటిలు పేపరును సమకూర్చిన సోదర సాయిబాబా భక్తులు చిరంజీవులు శ్రీ తుమ్మలపల్లి రామమోహనరావు (విజయవాడ) మరియు శ్రీ N. రాధాపతిరావు (విజయవాడ)లకు, వీరి కుటుంబ సభ్యులకు శ్రీ సాయీ భగవానుడు ఆయురారోగ్య ఐశ్వర్యములు, సుఖశాంతులు ప్రసాదించుగాక అని నా ప్రార్థన. ఈ గ్రంథమునకు ఆముఖము తానే యేరి, కోరి, చి. శ్రీ.విద్వాన్ E.మునిరత్నం నాయుడుగారిచేత పలికించు కొనిన శ్రీ సాయీనాథుడు వీరిని వీరి కుటుంబమును సర్వథా సర్వథా సంరక్షించుచూ, వీరి సేవలనేకము స్వీకరించుగాక అని నా ప్రార్థన.

భవిష్యత్కార్యక్రమము

శ్రీ సాయీబాబా క్రొత్త క్రొత్త బాధ్యతలను మన భుజస్కంధములపై ఎప్పటి కప్పుడు పెట్టుచునేయున్నారు. తండ్రిగారు రచించిన "ఏమీ! నిన్ను పేక్షింతునా ?" [శ్రీ సాయీబాబా జీవితచరిత్ర - భక్తుల అనుభవములు] అను మహత్తర గ్రంథమును కోరుచూ భక్తులెందరో లేఖలు వ్రాయుచున్నారు. కాని లోగడ ముద్రణ జరిగిన ప్రతులు భక్తులకు పూర్తిగ పంపిణీ జరిగిన విషయము మీకు విదితమే. ఇప్పుడు యీ గ్రంథరాజమును పునర్ముద్రణ కావించవలసిన ఆవశ్యకత యేర్పడినది. ఇది 5 సంపుటములు. 1200 డెమ్మిసైజు పుటలు కలిగి అధిక ధన వ్యయముతో కూడిన బృహత్తర కార్యక్రమమై యున్నది. సుమారు 25.000/-లు వెచ్చించవలసియున్నది. దీని ముద్రణ విషయమైలోగా ప్రమురణములలో భక్తులకు విన్నవించితిని. ఒక్కొక్క సంపుటమునైనా 1985 లో ప్రారంభించి క్రమముగ

ముద్రించవలెనని, 1985లోనే దీనిని ప్రారంభించవలెనని నా ఆకాంక్ష. శ్రీ సాయీ ప్రభువు అనుగ్రహించి మన ఆశయసిద్ధికి చేయూతనీయగలడని పూర్తి విశ్వాసము కలదు. ఈ గ్రంథ ముద్రణమునకు ఒక్కొక్కరు రు 116/-లు యిచ్చి, పోషకులుగ చేరి, అట్లే పరిచితులను, మిత్రులను చేర్పించవలెనని, వీరిని శాశ్వతపోషకులుగ చేర్చి, ఇదివరలో ప్రకటించిన, ఇకముందు ప్రచురించనున్న అన్ని గ్రంథములు నొక్కొక్క ప్రతిని వీరికి పంపబడునని, శ్రీ సాయీ ప్రభువు మీకెల్లరకు తగిన ప్రోత్సాహము - శక్తి సామర్థ్యములు ప్రసాదించి ఈ కృషిలో భాగస్వాములుగ చేయగలడని నా అభ్యర్థన - ధృఢవిశ్వాసము. మరియు శ్రీ సాయీ అనుసరణము - శ్రీ సాయీ విజయము - మా తండ్రిగారి జీవితచరిత్ర తదితర గ్రంథములు అవకాశమును అనుసరించి వెలువరించ ప్రయత్నించగలను.

శ్రీ సాయీ నిలయమున నిత్యపూజలందుకొనుచున్న పాలరాతి విగ్రహ శ్రీ సాయీప్రభువునకు ప్రత్యేకముగ మందిర నిర్మాణము చేయు కోర్కెను ఇదివరలో ప్రకటించితిని. కొందరు భక్తులు కొంత సహాయమునందించిరి. ఇదియు అధిక వ్యయముతో కూడిన కార్యమగుటచేత అట్లే నిలచియున్నది. సర్వభారములు వహించి, తగు సమయమున, తన కార్యమును తానే నిర్వహించుకొని శ్రీ సాయీబాబా ఈ నిర్మాణము జరిపించుకొనునని నా నమ్మకము. పై కార్యభారములన్నియు నిర్వహించుటకు మీరు యింతవరకు చూపుచున్న అవ్యాజానురాగములు యికముందును నాయందు ప్రకటించి, చేయూతనిచ్చి, కృతకృత్యుని చేయకోరుచున్నాను. శ్రీ సాయీ నిలయ ప్రచురణములు ఆంధ్రదేశమున నలుమూలల వ్యాప్తిచేయుటలో, ప్రతి సాయీ భక్తుని యింట ఈ గ్రంథములు విలసిల్లుటలో భాగస్వాములుగ చేసిన మిమ్మెల్లరను శ్రీ సాయీప్రభువు సర్వదా కాపాడవలయునని నా ప్రార్థన.

కృషి కృతార్థమగును సాయి కృపనుబడయ !

ఇట్లు

శ్రీ సాయీభక్తపాదరేణువు,
బాపట్ల వేంకట పార్థసారథి

శ్రీ సాయీనిలయమ్
చెరువు
1-3-1985

— ౦ —

పోషకులు

		రూపాయలు
శ్రీమతి Dr. K. సుభద్రాదేవి M. B. B. S. M. D. మరియు వీరిభర్త చి. శ్రీ Dr K. రామకుమార్, M. B. B. S. M. D.	గుంటూరు	250
శ్రీ R.V. రాజేశ్వరరావు M. A. B. L. Advocate	కొవ్వూరు	199
శ్రీ G. రామారావు -	ఖరగ్‌పూర్	136
శ్రీ చింతా శ్రీరాములు	పాలకొల్లు	120
కీ. శే. శ్రీ మాచవరం నరసింహారావు	Hyderabad	116
శ్రీ D. లోకనాధనాయుడు G. P. O.	తాడేపల్లిగూడెం	116
కళాప్రపూర్ణ శ్రీ పసల సూర్యచంద్రరావు	తాడేపల్లిగూడెం	116
శ్రీ మంచికంటి వెంకటరామకృష్ణారావు J. E.	బొంబాయి	116
శ్రీ R. రామచంద్రరావు, వీరి ధర్మపత్ని పద్మజ, కుమార్డు చి॥ సాయిప్రవీణ్	మార్కాపురం	116
శ్రీ M. S. అప్పారావు B. E; Assistant Engineer	విశాఖపట్నం	100
శ్రీ M. N. Rao	Calcutta	100
శ్రీ M. వెంకటరెడ్డి, B. A. B. L. అడ్వోకేటు	తణుకు	100
శ్రీ సావడి సత్యనారాయణమూర్తి	కురుగోడు.	75/-
శ్రీ N. మహాదేవ శాస్త్రి, M, Sc. M, ed.	వరంగల్లు	75/-
శ్రీ C. విస్సావదానులు.	రాజమండ్రి	70/-
శ్రీమతి దేవకమ్మ.	బెంగుళూరు	68/-
శ్రీ D. V, కృష్ణమూర్తి	నంద్యాల	60/-
శ్రీ ఆదిపూడి మోహనరావు	రాజమండ్రి	58/-
శ్రీ V- భరతుడు, Dy. Ex. Engineer.	చీమకుర్తి.	58/-
శ్రీ S. V. రాఘవులు.	హైదరాబాదు.	60/-
శ్రీ G. D. రంజన్. B, Sc. (Hon)	హైదరాబాదు	50/-
శ్రీ Dr. N. V, R. సాంబశివరావు.	విశాఖపట్టణము	50/-
శ్రీ యర్రా రామమోహనరావు	హైదరాబాదు	50/-
శ్రీ Dr. A. V. సుబ్రహ్మణ్యం. L. M. P.	కందుకూరు	58/-
శ్రీ శేషగిరి సత్యనారాయణ	రామచంద్రాపురం	50/-

శ్రీ G. వెంకటాద్రి.	ముద్రనూరు	48/-
శ్రీ శ్రీనివాసస్వామి పూజారి,	ఉట్నూరు.	40,-
శ్రీ M. చిరంజీవిరావు,	నర్సాపురం.	40/-
శ్రీ E. మునిరత్నం నాయుడు, M. A. M. E, D:	శివరామపురం	40/-
శ్రీమతి K. శ్యామలాంబ.	జబల్‌పూరు	40-
శ్రీ పొన్నాడ జగన్నాదం, వీరిధర్మపత్ని తులశమ్మ	రాగోలు:	30
శ్రీS. హనుమంతు.	కర్నూలు	30-
శ్రీ J. V. సుబ్బయ్య. Lecturer	ఒంగోలు	30-
శ్రీ వేదాంతం వెంకట నరసింహాచార్యులు, వీరిధర్మపత్ని రామలక్ష్మి.	దూసి	30-
శ్రీమతి A. హైమావతి ,	మండపేట	30-
శ్రీ V. వెంకయ్యశర్మ,	మచిలీపట్నం	30-
శ్రీ G. శ్రీరాములు:	ఊళ్ళపాలెం	28-
శ్రీ మతి G. అరవింద.	హైదరాబాదు	25-
శ్రీ తిక్కవరపు శివరామిరెడ్డి,	మాచర్లవారిపాలెం	25-
శ్రీ K, V. సూర్యనారాయణరావు,	ఇల్లెందు	25-
శ్రీ ములుకుట్ల రామమూర్తి. S. T. O.	రై. కోడూరు	25-
శ్రీ శ్రీగిరిరాజు శేషగిరిరావు.	గుండ్లపల్లి.	25-
శ్రీ A, L. నరసింహమూర్తి. Advocate.	కాకినాడ	25-
శ్రీ M. కృష్ణమూర్తి.	ఏలూరు	25-
శ్రీ D. రమాకాంతరావు.	విశాఖపట్టణము	25-
శ్రీ P. రామకృష్ణయ్య	వాల్టెరు	20-
శ్రీ Dr. V. N. శర్మ	మద్రాసు	20-
శ్రీ A. V. S. D. నరసింహారావు.	రాజమండ్రి	20-
శ్రీ జగన్నాధం.	Harihar.	20-
శ్రీ J. V. రమణయ్య	పెద్దాపురం	20-
శ్రీ ద్రోణంరాజు రామచంద్రప్రభు.	ఖగజ్‌నగర్	20-
శ్రీ D. V. సాంబశివశాస్త్రి	హైదరాబాదు	20-
శ్రీ T. కృష్ణమూర్తి.	OWK,	20-
శ్రీ B. శ్రీనివాసరావు	OWK,	20-
(కీ. శే.) శ్రీ జాస్తి సూర్యనారాయణ,	జావిపూడి	20-
శ్రీ. గండ్లూరి గోవిందరావు.	మామిండ్లగూడెం.	20/-

శ్రీ K. V. కృష్ణారావు	J.L. కొవ్వూరు.	20-
శ్రీ K, V. సుబ్బారావు	తణుకు	20-
శ్రీ తిప్పరాజు కామేశ్వరరావు	గుంటూరు	16-
శ్రీమతి గానుగపాటి ద్వారకాకుమారి	కందుకూరు	15-
శ్రీ J. వెంకటేశ్వరరావు	శ్రీకొవ్విడి	15-
శ్రీ S. V. V. సత్యనారాయణ	కొవ్వూరు	15-
శ్రీ N. వెంకట్రావు	విశాఖపట్టణం	15-
" B. సుబ్రహ్మణేశ్వరరావు.	వర్సాపూర్	15-
" M. శ్రీరామారావు	కదిరి	15-
చి. కుమారి S. లీలాకుమారి.	మార్కాపురం	15-
శ్రీ శివరాజు భీమశంకరం,	వేగాయమ్మపేట	12-
శ్రీ అద్దంకి శీతారామయ్య పంతులుగారు	ఒంగోలు	12-
" రామినేని రామారావు.	కొండపాటూరు	12-

10 రు లు సమర్పించినవారు :

" వాకముల్లు రాములు మాష్టరు.	బెలమాం	
" చావలి లక్ష్మీనృసింహంగారు,	దూసి	
శ్రీమతి D. సూర్యకాంతమ్మ	సాలాపువానిపాలెం	
" C. పద్మావతి	గుంటూరు	
" నీలంరాజు రాజ్యలక్ష్మి	చెరువు	
శ్రీ S. వెంకటస్వామి.	కమలాపురం	
" M. కృష్ణానందం.	గుండవోలు	
" D. B. V. నారాయణాచార్యులు Dy. E. E.	నర్సీపట్నం	
" మాడా నాగలింగం.	రాజమండ్రి	
" S. V. V. సత్యనారాయణ	కొవ్వూరు	
" P. పుల్లయ్య. M. A,	జరుగుమల్లి	
" C. V. హరీష్.	రాజమండ్రి	
" V. గోపాలకృష్ణ.	L. వాడపల్లి	
" K. పట్టాభిరామారావు.	రాజమండ్రి	
" K. దుర్గామల్లేశ్వర్.	చిట్టిగూడూరు	
శ్రీ లింగంగుంట్ల మల్లిఖార్జునిరావు.	గుంటూరు.	
శ్రీ V. నారాయణగావు.	హైదరాబాదు.	
శ్రీమతి గరిమెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి.	వెదురుపాక	5/-
శ్రీమతి చల్లా వెంకట సీతామహాలక్ష్మి	రామచంద్రాపురం	5/-

— o —

శ్రీ విఘ్నేశ్వరాయనమః   నమః శ్రీకృష్ణాయభగవతే   శ్రీ సాయీసద్గురవేనమః

శ్రీకృష్ణసాయీగీతామృతము

1. శ్రీసాయీగీత - ఉపక్రమణిక

శరీరమను రథమున అర్జునుడను జీవి అధిష్ఠించి శ్రీసాయీకృష్ణ భగవానుని తన సారథిఁగఁ గల్పించుకొని యీ సంసారము-విశ్వ నాటక రంగమునఁ దనపాత్ర నభినయింపఁ దనవిద్యుక్త ధర్మము ననుష్ఠింప బయలుదేరియు భయానకమగు సంసరణ రణరంగమునుఁ గాంచిచకితుండై

కార్పణ్య దోషోప హత స్వభావః
పృచ్ఛామిత్వాంధర్మ సమ్మూఢచేతాః
యచ్ఛ్రేయ స్స్యాన్నిశ్చితం బ్రూహితన్మే
శిష్యస్తేఽహం - శాధిమాంత్వాం ప్రపన్నమ్ (2-7)

కుటుంబమును పీడించియైనను నేర్చినవాడు-కృపణుడు. వాని భావము కార్పణ్యము. కృపణత్వము. స్వప్రయోజనమే ప్రధానముగాఁ గలవాడు. స్వార్థపరుడు-అనిభావము

స్వామీ! ఇందరను వధించి, బాధించి, వీరు వీరి నాశ్రయించిన వారు కష్టముల పాలగుచుండఁజూచి, జీవించు తలంపుఁగలిగియుంటినే, ఘోర కార్యాచరణకుఁ గడంగితినే! నేనిపుడు చేయఁదగిన పని యేమి? నావిద్యుక్త ధర్మమేమో తెలిసికొనలేక నిన్ను ప్రశ్నించు చున్నాడను. ఇపుడు నాకు (ప్రియమైనది కాదు) శ్రేయమైన పని యేదో నిశ్చయించి తెలుపుము-నీకు శిష్యుడను (శాసింపఁదగిన వాఁడను) నీకు ప్రపన్నుడను. (నిన్ను శరణుచొచ్చినవాడను). నీకంటె నాకు వేఱు శరణ్యము లేదు - నీవీమార్గమున ప్రవర్తింపుమని నన్ను శాసింపుము (అర్జునుడను జీవి శ్రీసాయీకృష్ణుని ప్రశ్నించు చున్నాడు).

వివరణము : శ్రేయో మార్గముఁ దెలిసికొని అనుసరించుచు జీవయాత్ర సాగిప నిశ్చయించుకొను జీవి బ్రహ్మజ్ఞుడగు సద్గురువును సమాశ్రయించి, తన మనోవ్యాకులతను దెలువుకొని, సంపూర్ణ శరణాగతి చేయవలయును. ఈ చర్మ చక్షువులకు గోచరించు వివిధ రూపములుగల జీవులు వేర్వేఱు వ్యక్తులని, తానీ జీవములకు మేలు కీళ్లు గలిగింప సమర్థుడనని, తానే కర్తయని, తలంచి, యిందఱను బాధించి, తాను జీవింపఁ దలచుచున్నాడను అను వ్యసనముచేఁ కర్తవ్యము గోచరింపనివాడు, తన జీవితమునంతదనుక సుఖములని భావించి పర్యవసానమున కష్టములుగా గుర్తించి జీవితముపై విసుగు-నిర్వేదము పొందినవాఁడు - శాస్త్రములు తనకంటె బుద్ధి వరిష్ఠులు తెలిపిన బోధలు స్వకీయానుభవములను పురస్కరించుకొని తన కీవిశ్వమున అవలంబనము - శరణ్యము అని విశ్వసించి సద్గురుదేవుని శరణుఁ జొచ్చును.

సంపూర్ణ శరణాగతిఁ జేసిన క్షణమునుండి, ఆశ్రితుడగు శిష్యునిఁ గరుణించి, వాని సకల భారములను సద్గురువు వహించి, తన వానిపై ప్రేమకిరణములఁ బఱపి, తనపలుకులచేత, కనులచేత శ్రేయో మార్గము నెఱుకపరచి, చేయూతనొసగి, గమ్యమునకుఁ జేర్చును. జనన మరణాత్మక సంసారచక్రభ్రమణమునుండి విడివడు నివృత్తి మార్గమున పయనము సాగింపఁదలచు జీవి, 1. గాఢ విశ్వాసము (నిష్ఠ) 2. ధైర్యముతోఁగూడిన ఓర్పు (సబూరి) అను రెండుకానుకలు తొలుత గురుదక్షిణగ సమర్పించి సద్గురుదేవునకు సంపూర్ణ శరణాగతిఁ జేయవలయును. అపుడు సద్గురువు ఆశ్రితుని దనవానిగ స్వీకరించి తీర్చిదిద్దును. తనయంత వానిగ గావించును. (అపనా సరీకా కరితత్) ఇదియే భ్రమరకీటక న్యాయము]

శ్రీ మద్భగవద్గీత - సాంఖ్యయోగము

నత్వేవాహం జాతునాసం - నత్వం నేమేజనాధిపాః
నచైవనభవిష్యామ స్సర్వేవయ మతః పరమ్ (2.12)

నేనొకప్పుడును లేనివాఁడనుగాను-నీవు లేనివాడవుకావు_ఈరాజులంతయును లేనివారలుకారు. ఇఁకమీఁద నేని యీ యందఱము లేక పోము. అనగా యెప్పుడు నున్నవారమే.

నాఽసతో విద్యతేభావో నాఽభావో విద్యతే సతః
ఉభయోరపిదృష్టోఽన్త స్త్వనయో స్తత్త్వ దర్శిభిః (2.16)

అస్థిరములైన దేహాదులకు(స్థిరత) ఎల్లకాలము వుండుటలేదు.స్థిరమైన ఆత్మకు (అస్థిరత) ఏకాలమునైన లేకపోవుటలేదు. ఈ రెంటియొక్క (దేహము - ఆత్మ) భేదము తత్త్వదర్శనులగువారలు ఎరుగుదురు.

శ్రీ సాయి గీత : (అద్వైత స్థితిలో) నేను నిరాకారుడను. సంపూర్ణుఁడను. నిర్గుణుఁడను నాకొక పేరులేదు. నివాసములేదు. (ద్వైత భావమున) కర్మముచే బద్ధుఁడనై ఒకదేహమున జేరితిని (కావున) ఒకపేరు - నివాసము పొందితిని నాపేరు "దేహి". ఈ ప్రపంచము నానివాసము. 'బ్రహ్మము' - నా తండ్రి. 'మాయ'. నాతల్లి. వారి కలయిక వలన ఈ దేహము పొందితిని.ఈ విశ్వమున తోఁచు సకలము అశాశ్వతము. పరిణామము (మార్పు) పొందునది. (సా. బో. 61)

నేను పర్వర్దగర్ (దైవము) అగుదును. నేను శిరిడీయందును ఎల్లయెడల నుందును. నావయస్సు లక్షల సంవత్సరములు - నావని ఆశీస్సుల (దీవనల) పలుకుట. సమస్తవస్తువులు నాకుచెందినవే. ప్రతి వస్తువు ప్రతి జీవికి నేనేయిత్తును. (సా. బో. 61-62)

గమనిక :- సా. బో. = "శ్రీ సాయినాథబోధామృతము" లోని సూక్తులు,

ఈ దృశ్య ప్రపంచము నిలుకడలేనిది, అస్థిరము. పరిణామమును (మార్పు) నొందుచుండునది; మూఁడున్నర మూరలు ప్రమాణము గలిగి 'కుఫినీ'చే కప్పఁబడిన యీ తనువును "సాయీబాబా" అని తలంచుట అవివేకము. అని బాబా తనభక్తులకు బోధించినాఁడు. మరియు మృతినొందినవారికై శోకించు తన భక్తులకు బాబా యిట్లు బోధించిననాడు "మృతి నొందిన ఆ బాలుని ఆత్మను ప్రవేశించిన నూతన తనువును పరిమార్చి, యందుండి కొనివచ్చి, యీ మృత దేహమునఁ జేర్చి పునర్జీవితునిఁ జేయఁగలను కాని, ఆ నూతన తనువుఁ జేయగల మంచిపనులను చెఱచినవాఁడనగుదును (సా. బో-93)

వివరణము: ఉపాసని బాబాకుతప్పతక్కిన ఆశ్రితులకెట్టి కఠిన నిష్ఠలు శ్రీసాయీప్రభువు విధింపక పోయినను అసత్యము - అస్థిరమునైన వానిని సత్యము - స్థిరములగునని విశ్వసింపవలదని, ప్రధాన వస్తువును విడిచి నీడకై ప్రాకులాడవలదని, భౌతిక వస్తువుల కొఱకై వ్యామోహము పొందుట అవివేకమనియుఁ దనబిడ్డలకు బోధించినాఁడు. బాబా తన దైవీసంపత్స్వభావము - ఋతంభర ప్రజ్ఞ తన వారికెఱుకపఱచి, యీ సత్యప్రబోధమును పలుమాఱులు వారివారి స్వానుభవముల పాదుకొనఁజేసిన విషయములు ముమ్ముందుఁ దెలిసికొనఁగలరు.

2. శ్రీ మద్భగవద్గీత-కర్మయోగము

నియతం కురుకర్మత్వం - కర్మజ్యాయోహ్యకర్మణః
శరీరయాత్రాపిచతేన ప్రసిద్ధ్యేద కర్మణః (3-8)

నీనియత కర్మములను సలుపుము. (విద్యుక్త) కర్మములనుచేయకుండుట కంటె కర్మము లాచరించుటయే శ్రేయము-కర్మముల నాచరింపని యెడల దేహయాత్ర (పోషణము) నీకు సాధ్యముకాదు.

శ్రీసాయీగీత : (సంతృప్తి - శరణాగతి)

దైవము గొప్పవాఁడు. అతఁడు మహాప్రభువు–"అల్లామాలిక్" దైవమెంత గొప్పవాడు ! అతనితో నెవరు సమానులుకారు. అద్వితీయుడు. అతఁడే సకలమును సృష్టించి, పోషించి, లయింపఁ జేయువాఁడు. ఆతంఁడి లీలలనూహ్యములు. మనతలంపులను ఆయనకధీనములఁ గావించి ఆయన మనలనిలుపఁ దలచిన విధమున నిలుచుటకు సంతృప్తి నొందుదము. "అల్లా రఖేగా వైసా రహేనా"-ప్రాప్తించిన దానిని స్వీకరింపుము. సంతృప్తి, సంతోషములఁ బొందుము. ఎన్నడును ఆందోళన పొందకుము. ఆతంఁడి సమ్మతి, సంకల్పము లేక ఒక ఆకే నియుఁగదలదు"

ఋజుభావము–నిర్భయము–సాధుత్వము కలిగియుండవలయును. మనలో నెవరికివారు వారి ధర్మములను–విధులను నిర్వర్తించు చుండవలయును. కాని మనపనులకు మనమే కారణములము – కర్తలము – అని తలంచి ఏక్షణమునందైన మోహ భ్రాంతులను పొందరాదు. కర్త దైవమే ! ఆయన స్వాతంత్ర్యము – మన పారతంత్ర్యములను గుర్తించి, సకల కార్యములు ఆ స్వామివిగనే తెలిసికొనవలయును అటుల గావించిన మనము అలిప్తులమై కర్మబంధముల నుండి విడివడుదుము (సా. బో. 267)

"యోగ- యాగ_తపో – జ్ఞానముల నుపార్జింపఁజాలని జీవితము వ్యర్థము" (సా. బో. 290) నీవు భోజనము చేయుచూ నూరక కూరుచుండువా (సబూరి) ఓర్పును, ధైర్యమును పాదుకొలువుకొనుము; (సా. బో. 291)

వివరణము: శ్రీసాయీబాబా యందుగల ప్రత్యేకత గమనింపఁదగును దైవమును జేరుటకు సులభమార్గము బాబా తన ఆశ్రితులకుఁ దెలిపిన ను ప్రపంచ కార్యకలాపములకు విముఖులరగుఁడనికాని, కుటుంబ-

సాంఘిక ధర్మములను తారుమారు చేయుఁడని కాని, తనవారికి బోధించలేదు. బ్రహ్మచారికాని, గృహస్థుఁడుకాని తనవిధులను తాను నిర్వర్తింపవలయునని, అటుల గావించుచున్నను తాను గావించు సకల కర్మములు భగవత్కర్మములని మాత్రము మఱువరాదనియు, అట్టి సకల కర్మఫలములను సర్వేశ్వర పదసమర్పణముఁ గావించి తీరవలయునని బాబా బోధించినాడు. ఆబోధలను కేవల ముపదేశములు మాత్రమే కానీయక తన బిడ్డలు స్వకీయానుభవములందు గుర్తింపఁ గలుగునటులఁ గావించినాఁడు. దయామయుఁడుగు భగవానుఁడు ప్రతి వ్యక్తికిఁ బ్రసాదించిన దేహ బుద్ధి బలముల నితరుల మేలుకొఱకు ఉపయోగింపక కేవల స్వార్థప్రయోజనములకు వినియోగించుకొనుట "కార్పణ్యదోషము" అని మన శాస్త్రములు విశదపఱచుచున్నవి.

కావున ప్రతివ్యక్తియు తనశక్తి నితరుల మేలుకొఱకు వినియోగించి ప్రవర్తించుటచేతనే తనను తానుద్ధరించుకొనుచున్నాఁడని గ్రహింపఁదగును. ఈ సత్యమును బాబా తాను ఆచరించి తనజీవితము తన దైనందిన ప్రవర్తనలద్వారా తన ఆశ్రితులకు బోధపఱచినాఁడు. ఎడతెఱపిలేక బాబా కావించు నిస్వార్థసేవాకార్యములే విశ్వకల్యాణప్రదములై జనానీకమునకు ఐహికక్షేమము నైతికాధ్యాత్మికాభ్యున్నతులను గలిగించినవై యున్నవి. ఇదియే భగవద్గీతయందు ప్రతిపాదింపబడిన కర్మయోగము నందలి సారాంశమని మనము గ్రహింపవలయును.

3. శ్రీ మద్భగవద్గీత-జ్ఞానయోగము

బహూనిమేవ్యతీతాని జన్మాని తవచార్జున
తాన్యహంవేద సర్వాణి నత్వంవేత్థపరంతప. (4-5)

అర్జునా! ఇంతకుపూర్వము నాకనేక జన్మములు గడచినవి. నీకును అనేక జన్మలు గడచినవి. వానినన్నిటిని నేనెఱుఁగుదును. నీవు వాని నెఱుఁగఁజాలవు.

యదాయదాహిధర్మస్య గ్లానిర్భవతిభారత
అభ్యుత్థాన మధర్మస్య తదాఽఽత్మానం సృజామ్యహమ్. (4-7)

అర్జునా! ఎప్పుడెప్పుడు ధర్మమునకు హానికలుగునో ఎప్పుడెప్పుడ ధర్మమునకు పెంపుగలుగునో ఆయా సమయములందు నన్ను నేను సృజించు కొనుచుందును.

పరిత్రాణాయ సాధూనాం-వినాశాయ చ దుష్కృతాం
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే. (4-8)

సాధుసంరక్షణము-దుష్టశిక్షణము కొఱకు ధర్మమును చక్కగ నిలుపుట కొఱకు యుగయుగమున (అవుసరమైనపుడెల్ల) అవతరించుచుందును.

శ్రీసాయిగీత : సా. బా :- ఆహా! ఇప్పటి కెన్ని జన్మములనుండి మీ వెంటనుంటిని? మనము మరల మరల కలియుచుందుము. రేయింబవళ్లు నాబిడ్డలను గూర్చి జాగ్రత్త పడవలయును (సా. బో. 97)

నావని ఆశీస్సులు పలవుట (సా. బో. 62)

నీటిని నాచు కప్పివుచ్చునటుల జ్ఞానము అజ్ఞానముచే నావరింపబడినది. నాచును తొలగఁజేయుము. స్వచ్ఛమైన జలముతోఁచును. నీటిని సృష్టించవలసిన పనిలేదు. నీరు అందేకలదు. ఇట్టిదని నిరూపింపవలవికాని మాయచే కల్పితమైనదీప్రపంచము. అజ్ఞానమే మాయ అయినను అజ్ఞానమే అజ్ఞానమును భాసిల్లఁజేయును. జ్ఞానము ఎఱుఁగఁబడవలసినదే కాని ప్రత్యక్షముగ ఉపదేశించుటకు సాధ్యముకాదు. (సా. బో. 183)

వివరణము : విజ్ఞుడగువాఁడు తన యీ జీవితము పూర్ణమని, తుది జన్మమని సంతృప్తి నొందఁజాలఁడు. అనంత కాలగర్భమున మాటుపడి, విస్పష్టముగాక తనకగమ్యమగు గతమును గూర్చియు, భవిష్యత్తును గూర్చియు నెంతయో యోచించుచుందును. ఇట్టి భూత

భవిష్యత్తులను దృష్టి యందుచుకొని వర్తమాన జీవితమునుగూర్చి తలంచుచుండును. ఇట్టి అనంతమును అవ్యక్తమునైన కాలము అను మహాసముద్రమున వర్తమాన జీవిత పరిమితి నొకబిందువు మాత్ర మగ భావించును. జ్ఞానియగు వానికి నిట్టి జీవిత దృక్పథము సుఖదుఃఖా దులందు సమచిత్తము పొదుకొలుపుటకు సమర్థమైనది యగును.

ఈ విచిత్ర విశ్వప్రవర్తన మొకనిర్ణీతమైన సిద్ధాంతముపై నాధారపడియున్నది. అట్టి ఈశ్వరనిర్ణీత సిద్ధాంతములకు విరుద్ధములుగ నేయే శక్తు లెందెందుఁ బొడచూపినను ఆయా దేశకాలాదుల కను గుణముగ సర్వేశ్వరుఁడవతరించి, అట్టి విపరీత దుష్టశక్తులను రూపు మాపి, శాశ్వత ధర్మమును సంస్థాపించి విశ్వ ప్రవర్తనమును నిరా టంకముగ వర్ధిల్లఁజేయును. ఈ విషయమును గమనించి, తదను గుణ్యా ముగ జీవితము గడపు సజ్జనులకు జగన్నాథుఁడు రక్షకుఁడై సంసార సాగరమునఁ గూలనీయక కాపాడుచుండును. శ్రీ సాయీప్రభువు మూర్తీభవించిన సర్వేశ్వరుఁడని భక్తులు విశ్వసింతురు.

జ్ఞానము సుస్థిరము. అజ్ఞానము క్షణికమాత్రము. నిలుకడలేనిది. జ్ఞానసిద్ధి (ఎఱుక) గలుగుటయే భగవానునిఁ జేరుట-యని మనము గ్రహింపఁదగును.

4. శ్రీ మద్భగవద్గీత-కర్మసన్న్యాసయోగము

బ్రహ్మణ్యాధాయకర్మాణి సంగంత్యక్త్వాకరోతియః
లిప్యతేనసపాపేన పద్మ పత్రమివాంభసా (5-10)

సకల కర్మములను పరమాత్మ యందుంచి (పరమేశ్వ రార్పణ బుద్ధి కలిగి) ఆయా కర్మఫలము నందాసక్తి వదలి సమాచరించు వానిని తామరపాకును అంటని నీరమటుల ఆయా కర్మ సంబంధములగు పాపములంటవు.

విద్యా వినయసంపన్నే బ్రాహ్మణే గవిహస్తిని
శునిచైవశ్వపాకేచ పండితా స్సమదర్శినః (5-18)

వినయ విద్యలు గలిగిన విప్రునందు, గోవునందు, ఏనుగునందు కుక్కయందు, అట్టి కుక్క మాంసమును భక్షించు చండాలునందు విజ్ఞులగు సాధువులు సమదృష్టి కలిగియుందురు.

శ్రీసాయిగీత : సా. బా:- భగవానుని అనుమతిలేనిదే నేనేమియు చేయఁజాలను. (సా. బో. 101)

సా. బా:- మన తలంపుల నాయన కధీనములుగావించి, ఆయన మనల నిలుపఁదలచిన విధమున నిలుచుటకు సంతృప్తి నొందుదును. "అల్లా రఖేగా వైసా రహేనా" (సా. బో. 267)

సా.బా:- సోమరితనము వహింపకుము. ఏదొక కృషిచేయుము. దైవ నామమును స్మరింపుము. సద్గ్రంథములను పఠింపుము. (సా. బో. 269)

సర్వవ్యాపకత్వము : నేను నిరాకారుడను. ఎల్లడలనున్న వాడను. ప్రతివస్తువు నందున్నవాడను. ప్రతి పదార్థమున దానికావలనున్న వాడను. నేనాకాశమునంతట నిండియున్నవాడను. నీ దృష్టికి గోచరించునది సకలము నేనే. నేను చలింపను. కదలను. (సా. బో. 66)

ఈ దృశ్యము సకలము నా ఆకారమే-చీమ-ఈగ-రాజు-పేద (సా. బో. 67)

ఆకలి నొందు కుక్కకు అన్నము పెట్టుట నన్ను భుజింపఁబెట్టుటయే. దాని ఆకలి తీరిన నా ఆకలి శమించును. (సా.బో. 69)

ఒక్కొక వేళ కుక్కగ - నొక్కొకతటి పందిగ - నేనువత్తును. పత్నిభక్తుడు ప్రతిజీవియందు నన్ను గుర్తించి, తగిన రీతిని ఆదరించునో ఆతఁడనుగ్రహింపఁబడును. (సా. బో. 71)

ఎల్లప్రాణులను ప్రేమించుము (సా. బో. 268)

వివరణము : శ్రీ సాయీనాథుఁడు మనకు ప్రత్యక్షానుభవమున విశదపఱచిన అంశములఁగనుడు. వివిధ యోగముల (కర్మ-భక్తి-జ్ఞానము) సామరస్య సమన్వయములను చక్కగ విశద పఱచుటచేతనే శ్రీ మద్భగవద్గీతల ప్రసిద్ధి-విశిష్టత-ప్రకటమగుచున్నది. జ్ఞాన (సాంఖ్య) కర్మయోగముల రెంటినొక్కటిగ నెఱుఁగఁ జాలినవాఁడే సత్య దృష్టి గలవాఁడని శ్రీకృష్ణ భగవానుఁడు తెలిపినాఁడు. బాహ్య ప్రపంచము నకు విధి విరామములులేక కర్మముల నాచరించుచున్నటుల (మానవుఁడు) కనఁబడుచున్నను ఆంతరంగికముగ త్యాగబుద్ధి - సకల కర్మ ఫలముల సర్వేశ్వరాంకితము చేయు ఎఱుకను-లెస్సగ హృదయమున పాదుకొనఁ జేయుచుండవలయును. అట్టి త్యాగరూపమైన పరమేశ్వ రాంకితమైన జీవితము పుణ్యపాప విదూరమై సకల కర్మబంధ విముక్త మగును. కర్మములను విడుచుట (కర్మసన్న్యాసము) కంటె (పరమేశ్వ రాంకితమైన) త్యాగరూపమైన కర్మయోగమే (లెస్సగ కర్మముల నాచరించుటయే) శ్రేష్ఠమని శ్రీకృష్ణ భగవాఁనుఁడు అర్జునునకు బోధించినాఁడు.

శ్రీ సాయీనాథుఁడు తన భక్తులనందఱను నిస్స్వార్థ సేవా కార్యముల నాచరింపుచు ఆయా కర్మ ఫలములను తన పదములకు సమర్పింపుమనియే బోధించినాఁడు. ఇదియే కర్మభక్తి జ్ఞానములనఁ బఁడు మూఁడు యోగముల యొక్క సమన్వయము. అజ్ఞాన-అహంకార జనితమైన భ్రాంతి నశించునంతవరకు సమత్వ దృష్టి వహిం చుట దుస్సాధ్యమే కాదు_దుర్లభమునగును. చీమల ఈఁగల ప్రభు వుల పేదలయందుఁ దానే యధివసించియున్న కారణమున సమదృష్టి వహింపుఁడని బాబా తన భక్తులకు బోధించినాఁడు.

హన్సిరాజు : అనువాఁడు పిల్లిని కొట్టిన ఆ ప్రేటు తనకు తగిలినట్లు బాబా చూపినాఁడు. (సా. బో. 73ఎ)

ఉపాసనీ మహారాజునకు, నల్లకుక్క, రోగియగు శూద్రరూపముల నున్నది తానే యని బోధపఱచి సమదృష్టి వహించుకటుల అనుభవ పూర్వకముగ బాబా ఎఱుక పఱచినాఁడు. (సా. బో. 73బి)

నానాసాహేబు చందోర్కరు తెచ్చిన పూరణ్ పోళీలను చీమలు ఈగలు రూపమున తానారగించినట్లు బాబా ఎఱుక పర్చినాఁడు. (సా. బో. 199)

తాను శ్రీకృష్ణుడుగ అర్జునునకు వ్యాగ్రూపమున బోధించిన విషయములను శ్రీ సాయీకృష్ణుఁడు తన భక్తులు దృష్టాంతముగ-అనుభవ పూర్వకముగ తెన్నగ గ్రహింపఁగలుగునటుల సంఘటనలఁ గూర్చి ప్రబోధఁ గల్పించినాఁడని మనము గ్రహించవలయును.

5. శ్రీ మద్భగవద్గీత-ఆత్మసంయమయోగము

సుహృన్మిత్రార్యుదాసీన మధ్యస్థద్వేష్యబంధుషు
సాధుష్వపిచపాపేషు సమబుద్ధిర్విశిష్యతే. (6-9)

మంచి హృదయముగల హితులయెడ, మిత్రులయెడ, ఉపేక్షితులయెడ, సములయెడ, ద్వేషించు శత్రువులయెడ, బంధువులయెడ, సత్ప్రవర్తనఁ గలవారియెడ దుష్ప్రవర్తనగలవారియెడ, సమభావము గలిగియుండువాఁడే అధికుఁడు(ఉత్తముఁడు)

నాత్యశ్నతస్తు యోగోఽస్తి న చైకాంతమనశ్నతః
నచాతి స్వప్నశీలస్యజాగ్రతో నైవచార్జున (6-16)

అధికముగ భుజించువానికి, భోజనమే చేయనివానికి, అధికముగ నిద్రించువానికి, నిద్రయే లేనివానికిని అర్జునా! యిట్టి (నేను తెలిపిన) యోగము దుర్లభము.

శ్రీసాయిగీత : సకల జీవములను ప్రేమించుట సా.బా:- ఎల్లప్రాణులను ప్రేమించుము-ఎవరితోడను కలహింపకుము. ప్రతీకార బుద్ధి

వహింపకుము. ఎవరిని నిందింపకుము. ఎవరేని నీకు వ్యతిరేకముగ మాటాడిన కలతపడక తొలఁగిపొమ్ము. ఇతరుల మాటలు నీతనువును దుస్సికొనవు. ఇతరుల పనులు వారినే బాధించును. నిన్ను బాధింపవు నీవు కావించునవియే నిన్ను బాధించును. (సా. బో. 268)

ఇతరనైతిక బోధలు : సా. బా:- (చంద్రాబాయి బోర్కరుతో) మన మితరులయెడ ద్వేషము- ఈర్ష్య- ప్రతీకారవాంఛ వహింపఁదగదు. ఇతరులు మనల ద్వేషించిన, నామజపమునకుఁ గడఁగి వారికి దూరముగఁదొలగుటమేలు (సా. బో. 270)

సా. బా:- (అబ్దుల్‌తో) చాల తక్కువగ భుజింపుము. వివిధ శాక పాకములు తగవు. ఏదొక అనుపాకముచాలును. ఎక్కువగ నిద్రింపకుము. నీవు చదివిన అంశములఁగూర్చి ధ్యానింపుము-అల్లాను స్మరింపుము. (సా. బో. 294)

సా. బా:- ఎవఁడేని ఇతరుని కోపించెనేని నేను వెంటనే బాధ పడుదును. ఇతరుని ఎవఁడేని నిందించిన నేను నొచ్చుకొందును. ఇత రులు నిందించిన ధైర్యముతో సహించువానినిఁ గూర్చి మిక్కిలి సంతోషింతును (సా. బో. 208)

వివరణము :- బాబా తనబిడ్డలకు ఎల్లవిషయముల ఎల్లవేళల మితత్వము పాటింపుమని బోధించినాఁడు. ఆధ్యాత్మిక సుఖమునకిది మిక్కిలి అవసరమని తెలిపినాఁడు.ఎవరేని మనల నిందించిన ఆనిందించిన వానికే హానికలుగును. మనము అట్టివానియెడ ప్రతీకారబుద్ధి వహింపఁ దగదు. వాని పలుకులు మన అభ్యున్నతికి హానిఁగూర్పవు. మనల చెఱచిన, బాగుపఱచిన మనము కావించు పనులే ప్రధానములు. సహింపరాని పరిస్థితులు మనల నలమికొనిన భగవన్నామస్మరణము కావింపఁదగును. దానిచే మనదైవీసంపత్పూరిత తరంగములు మన

వాతావరణమును గప్పిపుచ్చి ప్రతికూల వాతావరణమును త్రోసి రాజనగలవు.

యోగసాధనమందు దృష్టినిలుపుదుమేని, దేహపోషణమున కవసరమగు మాత్రము భుజింపఁదగును. మిక్కుటముగ దిగమ్రింగుట మానవలయును. అధికముగ నిద్రించుట తగదు. దేహపోషణమునకు మితత్వమెంతయు నవసరము. మనము చదువువానిని, వినువానిని, నేర్చు కొనువానినిఁగూర్చి మననము చేయఁదగును. దైవచింతనతో కాలముఁ బుచ్చదగును. బాబాబోధలలోని సారము ఇదియని మనముగుర్తించ వలయును.

6 శ్రీమద్భగవద్గీత - విజ్ఞానయోగము

మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతిసిద్ధయే
యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తితత్త్వతః (7-3)

వేలకొలది మానవులలో నే యొకఁడోజ్ఞానసిద్ధికై యత్నము చేయును. అటులజ్ఞాన సిద్ధికై ప్రయత్నించువారిలో నే యొకడో నన్ను యదార్థముగ గుర్తింపఁగలఁడు

చతుర్విధా భజంతే మాం జనాస్సుకృతినోఽర్జున
ఆర్తోజిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీచ భరతర్షభ
తేషాంజ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తిర్విశిష్యతే
ప్రియోహిజ్ఞా నినోమత్యర్థ మహంసచమమ ప్రియః (7-16-17)

అర్జునా! ఆర్తుడు (కష్టములనున్నవాఁడు) జిజ్ఞాసువు (తెలిసికొనవల యునను కోరికగలవాఁడు) అర్థార్థి (ధనము కోరువాడు) జ్ఞాని (ఎఱుక గలవాఁడు) అను నాలుగుతెఱఁగుల జనులునన్ను సేవింతురు. వీరంద ఱిలో ఏకాంతభక్తిగలిగి, నిత్యయుక్తాత్ముఁడైన (నిరంతరము నా యందు నిలుపబడిన మనస్సు గలవాఁడైన) జ్ఞాని శ్రేష్ఠుఁడు. అట్టిజ్ఞానికి నేను ప్రియతముఁడను. వాఁడు నాకుప్రియతముఁడైనవాఁడు

శ్రీసాయిగీత :- సా. బా:- (రఘానేతో) ఆపూచిన మామిడిచెట్టును చూడుము! ఆపూత అంతయు కాయలుకాసి పండిన అది యెంత చక్కని పంటయగును? కాని, కాయునా? పూతగనో, పిందెలుగనో గాలికి చాలభాగము రాలిపోవును ఏకొలదియో శేషించును.

(సా. బో. 134)

సా. బా :- (తార్ఖడ్ సతితో) అమ్మా! ఈరోజులలో నేను మిక్కిలి బాధింపఁబడుచున్నాఁడను. కొందఱు ధనమును, కొందఱు భార్యలను, మఱికొందఱు బిడ్డలను మొదలగు వానిని కోరుదురు. ఆహా! నాదగ్గఱఁగల దానిని కోరువారెవ్వరును లేరు. నేనిటుల వేచి వేచియున్నాఁడను. (సా. బో_97)

వివరణము :- శ్రీ శంకర భగవత్పాదులు "వివేకచూడామణి" యందు "జంతూనాం నరజన్మదుర్లభమ్" "సకల జీవములలో నర జన్మము దుర్లభమని- అటుల మనుష్యులుగ జన్మించిన వారిలో ఆత్మా ఽనాత్మ వివేకము సంపాదించి, ఆధ్యాత్మికాభ్యున్నతికై ప్రయత్నించు వారు మిక్కిలి యరుదు." అని తెలిపినారు. మనుష్యకోటియందే కొలది జనులు మాత్రమే అట్టి ప్రయత్నమున స్థిరబుద్ధి గలిగి యుందురు. అటుల ప్రయత్నించువారిలో పరమార్థసిద్ధిఁ బడయువాఁడే యెవఁడో యొకఁడుండును. అట్టివానికి భగవంతుఁడత్యంత ప్రియుఁడు. భగవానునకునట్టివాడు మిక్కిలి ప్రియుఁడైనవాఁడు.

మానవులలో పలువురు వారివారి ప్రారబ్ధములను పూర్ణముగ ఓర్పుతో సహింపఁదలఁపరు దుష్కర్మ ఫలానుభవమును తప్పించి, సుఖసంతోషములను సమకూరుమని దైవమును ప్రార్థింతురు. కొందఱు విద్యలను కూర్చుమని ప్రార్థింతురు. విద్యావంతులై దైవానుగ్రహము సంపాదించి, భాగ్యభోగములను, ఐహిక సుఖసంతోషముల బడయఁ గోరుచుందురు. బాబా తెలిపినటుల తానీయఁదలఁచిన దానిని కోరుటకెవరువత్తురా! యని నిరీక్షించుచున్నను- దానిని కోరుటకు ముందడుగు వేయువారు లేరు. అవ్యాజకరుణా సింధువు- ఏకైక

బాధువగు శ్రీసాయీ మహాప్రభువు అట్టివానికొఱకై యెంతయేనియు వేచియుండును.

7. శ్రీమద్భగవద్గీత - అక్షరపరబ్రహ్మయోగము

అంతకాలే చ మామేవ స్మరన్ ముక్త్వా కలేబరమ్
యః ప్రయాతి సమద్భావం యాతినాస్త్యత్ర సంశయః (8-5)

ఎవఁడు అంత్యకాలమున నన్నే స్మరించుచు తనువును విడుచునో వాఁడు నాభావమును పొందుచున్నాఁడు. (నన్ను జేరుచున్నాడు). ఈ విషయమున సందేహము లేదు.

ప్రయాణ కాలేమనసాఽచలేన భక్త్యా యుక్తో యోగ బలేన చైవ
భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్యసంయక్ సతంపరంపురుషముపైతి దివ్యమ్. (8-10)

అంత్యకాలమునందు చలింపని మనస్సు కలిగి భక్తియుక్తుఁడై యోగబలమున చక్కగ ప్రాణమును కనుబొమ్మల మధ్య నిలుపఁజాలు వాఁడు పరమ పురుషుఁడగు దైవమును పొందుచున్నాఁడు.

ఓమిత్యేకాక్షరం బ్రహ్మవ్యాహరన్ మామనుస్మరన్
యఃప్రయతిత్యజన్ దేహం సయాతి పరమాంగతిమ్.(8-13)

నన్ను స్మరించుచు శబ్దబ్రహ్మము ఏకాక్షరమగు ఓమ్ (ఓంకారమును) ను ఉచ్చరించుచు తనువును పరిత్యజించువాఁడు పరమపదమును దైవ మును పొందుచున్నాఁడు.

శ్రీసాయిగీత :- నిత్యము సిద్ధ సత్పురుషులను సందర్శింపుము. చక్కని నైతిక ప్రవర్తనముఁగలిగి యుండుము. అపుడు దేహావసాన సమయమున పవిత్రుఁడవగుదువు. అవసానకాలమున ఏవిధమైన కోరికలు కలిగియుండకుము. ఇష్టదైవమునందు మనస్సు నిలువుము. నీమనస్సు నీయిష్ట దైవమునందు లయించి యున్నపుడు మృతి గలిగిన నీవు ముక్తుఁడవగుదువు. (సా. బో. 123)

'యల్. కె. నూల్కర్' అవసానకాలము అతి శీఘ్రముగ సమీపించెను. తుది గడియలందు ఆయన వినువటుల పవిత్రగ్రంథములుచదువఁబడెను. బాబా పాదతీర్థములాయన కీయఁబడెను బాబాను ధ్యానించుచు నూల్కర్ ప్రాణములను విడిచెను.

సా. బా :- (నూల్కర్ మృతినిఁగూర్చి తెలుపుచు) తాత్యా! నూల్కర్ (మనకంటె) ముందుగ వెళ్ళినాఁడు. నేను నియమించినటుల నతఁడిచట నుండెను. అతఁడు సద్గతిని పొందినాఁడు. ఇఁక అతనికిజననము లేదు. (సా. బో. 333)

వివరణము : మనస్సునందు పవిత్రములైన తలంపుల నెల్లవేళలఁ గలిగియుండునట్లు చేసికొనఁదగు బాబా మనకు బోధించినాఁడు. దైవమునుగూర్చి ఆ తండ్రి మహాత్మ్యమును గూర్చి సర్వదా తలంచుచు గాఢవిశ్వాసము వహించి, సాధు సత్పురుష దర్శన స్పర్శన సంభాషణలందు మగ్నులరైన చాలునని వివిధములైన ప్రార్థనలు - పూజలు మొదలగు బాహ్య కార్యకలాపములతో నిమిత్తములేదనియు శ్రీ సాయిప్రభువు తెలిపినాఁడు. ఇటుల నిరంతరము దైవచింతనాభ్యాసము పెంపొందుకొనఁదగి అవసానకాలమున అది ఫలించి తీరునని అటుల నిరంతర దైవధ్యాన పరునకు తుదిక్షణమునను దైవ స్మరణము సహజముగ ప్రాపించి తీరునని మనము గ్రహింపవలయును. దాని ఫలము జనన మరణ రహిత పరమ పదప్రాప్తి శ్రీకృష్ణ భగవానుఁడు శ్రీ సాయీనాథుఁడు నిర్వచించినట్లు సద్గతి అట్టివానికి లభించును. ఇందు సందేహము లేదు.

మరణ సమయము తుది పరీక్ష. ఈ జీవితమునుండి భవిష్యజ్జీవితమున కందించుకూర్పు. ఆ క్షణమున మన మనస్సు వర్తించు స్థితి ననుసరించి భవిష్యజ్జీవితము ప్రాప్తించును. తుది క్షణమున మనస్సు దైవాభిముఖమై దైవధ్యానముతో ప్రాణముల విడుచునతఁడు తిరిగి పుట్టువులేని దైవసన్నిధానమును పరమపదమును పొంది తీరును.

8. శ్రీ మద్భగవద్గీత - రాజవిద్యా రాజగుహ్యాయోగము

అనన్యా శ్చింతయంతో మాం యేజనాః పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్. (9-22)

ఇతర మేదియుఁ దలపక ఏకాంతభక్తితో నన్ను శ్రద్ధతో సేవించుచు నాయందు లెస్సగ లగ్నమైన మనస్సు గలవారికి విహితములగు యోగము (లేనిదానిని సమకూర్చుట) క్షేమము (కలిగినదానిని రక్షించుట) సమకూర్చు భారము వహింతును.

పత్రం పుష్పం ఫలం తోయం యోమే భక్త్యా ప్రయచ్ఛతి
తదహం భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః (9-26)

ఎవఁడు భక్తితో పత్రమేని, పుష్పమేని, ఫలమేని, జలమేని సమర్పించునో అట్టి నిష్కామ భక్తుఁడౌ వాఁడు సమర్పించిన దానిని (కానుకను) మిక్కిలి ప్రీతితో నారగింతును.

యత్కరోషియదశ్నాసి యజ్జుహోషిదదాసియత్
యత్తపస్యసి కౌంతేయ తత్కురుష్వమదర్పణమ్. (9-27)

అర్జునా! నీవు చేయుదానిని, తినుదానిని, వేల్చుదానిని, దానము చేయుదానిని నీవు కావించు తపస్సును సకలము నాకు సమర్పింపుము. (ఆ యా కర్మముల ఫలము నాకు సమర్పింపుము)

అపిచేత్సుదారాచారో భజతే మామనన్యభాక్
సాధురేవ సమంత వ్యస్సమ్యగ్వ్యవసితోహిసః (9-30)

(అంతకు పూర్వము) అత్యధిక పాపవర్తనుఁడేయైనను ఏకాంత భక్తి కలిగి నన్ను సేవించువాఁడు దృఢభావముతోఁ గూడినవాఁడగుటచే సాధువు - అనియే తలంపఁదగును.

మన్మనాభవ మద్భక్తోమద్యా జీమాం నమస్కురు
మామే వైష్య సియుక్త్వైవ మాత్మానం మత్పరాయణః (9-34)

నాయందు నీ మనస్సు నిలుపుము! నాయందు భక్తి గలిగి యుండుము. నను యజింపుము. నను నమస్కరింపుము. ఈ విధముగ నీ ఆత్మను నాయందు లగ్నము చేసినవాడవై నన్నే పొందుచున్నాడవు.

శ్రీ సాయీగీత : అనన్యభక్తితో నన్ను చింతించుచు, నన్ను శరణు పొందినవానికి నేను ఋణపడినవాడను. నా ప్రాణమైన వెచ్చించి వాని రక్షించి తీరుదును. (సా. బో. 13)

నీ సకల సంకల్పములకు నన్నేకైక లక్ష్యముగఁ జేసికొంటివేని నీవు పరమార్థముఁ బడయఁగలవు. నన్ను చూడుము! నేను నిన్ను చూతును. (సా. బో. 19)

తన భారముల నాపై నిలిపిఁ నన్ను చింతించువానిని సర్వవిధముల ఆదుకొని రక్షింతును. (సా. బో. 26)

నేనిక్కడ నుండ నెవరేని ఏల భయపడవలె? (సా. బో. 33)

1914 శ్రీరామ నవమియందు లక్షల జనము బాబా చుట్టు జేరిరి. ఒక్క వృద్ధురాలు బిగ్గఱగ అఱచుచుండెను. వృద్ధురాలు; ఓ బాబా! ఈ మునలిదానిపై కరుణింపుము. నీ దర్శనము నాకు ప్రసాదింపుము.

బాబా పనుపున శ్యామా వెళ్ళి ఆ మునలిదానిని బాబా దఱికి తీసుకొని వచ్చెను. నాకేమి తెచ్చితివని బాబా అడిగెను. వృద్ధురాలు "ఇదిగో చలిది రొట్టెముక్క-ఉల్లిగడ్డ. నేనొకరొట్టె రెండు ఉల్లిగడ్డలు తీసుకొని బయలుదేరితిని. ఈ ఉదయమున ఆకలినొంది సగము రొట్టె నొక ఉల్లిగడ్డను భక్షించితిని. శేషించినవి యివిగో! వీనిని నీవు భక్షింపుము." బాబా ఆ చప్పని రొట్టెముక్కను అత్యాసక్తితో నములుచు "అమ్మా! నీ రొట్టె ఎంత మధురముగా నున్నది?" అనెను.

(సా. బో. 510)

నాయందెల్లప్పుడు మనసు నిలిపి, నాకు ముందుగ సమర్పింపక యే లవమేనియుఁ జవిచూడనివానికి, నాయందు ప్రేమ విశ్వాసములఁ బఱపుచు, నాకొఱకై శుశ్రూషాపనులు గని, యితరమేదియు లెక్కడకుండువానికిని నేను బానిసీడనగుదును. (సా. బో. 14)

నీవు భోజనము చేయునపుడు నన్ను తలంతువా? నేను నీ చెంగట లేనా? నీ వొకమెతుకైనా నాకర్పింతువా? (సా. బో. 79)

(అపరాధులయెడను బాబా కరుణ)

1915 దసరాలో నొకదినమున బాబా కాకా దీక్షిత్తుతో నిట్లనెను. "కాకా! మన దర్బారునందు మంచివారివలె చెడ్డవారును చేరుదురు......ఒక గుమాస్తా వచ్చి బాబా పాదముల వ్రాలెను. ఆ గుమస్తా అతని యజమాని ధనము నపహరించిన కారణమున ఒక "వారంటు" జారీ చేయఁబడియుండెను. ... ... బాబా బోధలను పాటించి, తన నేరమును ఆ గుమాస్తా అధికారులకు తెలుపుకొనెను. ఆతని యజమాని ఆ గుమాస్తాను స్వల్పశిక్షతో విడుదల చేయించెను. (సా. బో. 563)

ఎల్లప్పుడు నీవు సత్యవ్యవహారముగ సంచరింపుము. నీవెక్కడనున్న నెల్లవేళల నిన్ను విడనాడక నీవెంట నుందును. (సా.బో. 11)

వివరణము : ఇచట పాఠకులు భగవద్గీతలో 22వ శ్లోకములోని "అనన్యాశ్చింతయంతో మాం ..." భావమును తరువాత పలుకఁబడిన శ్లోకములను దృష్టియందుంచుకొని చదివినగాని యందలి భావము చక్కగ బోధపడదు. బలీయమై సర్వత్రా వ్యాపించిన వాయువు ఆకాశమునందణఁగియున్న విధమున ఈ సమస్త విశ్వము నిరాకారుఁడైన తనచే వ్యాప్తమై యున్నదని, అఖిల జీవములు తనయందే చేరియున్నవని శ్రీకృష్ణుఁ డర్జునునకు బోధపఱచెను. ఈ విశ్వసృష్టి స్థితిలయములకు తానేకైక కారణమయ్యుఁ దానెట్లు వికార

రహితుండై యున్నదియు విశదపఱచెను. అటులగుటం దానులేనిది ఈ విశ్వమున పరమాణువైనను లేదని తెలిపెను. ఇట్టి సర్వవ్యాప్తి- సర్వ నియంత - సర్వాంతర్యామి - సర్వేశ్వరుండగు భగవానునందు అనన్య భక్తికలిగి సేవించువారి కిహపర సుఖశాంతుల ప్రసాదించుచు యోగక్షేమ భారము వహించుచు ఆ పరాత్పరుండు రక్షించితీరును.

భగవానుండు- శ్రీ సాయీప్రభువు కోరునది నిర్వంచిత భక్తి- నిరతి యాసక్తి మాత్రమే. ఇతర బాహ్యాడంబరములతో ఆ తండ్రికి నిమిత్తము లేదు. భక్తుండు భగవానున కర్పించు వస్తువుయొక్క విలువ - బాహుళ్యము ప్రధానము కాదు - సమర్పణ కృతియందు తనవాండు ప్రకటించు ప్రేమ - ఆసక్తి - ముఖ్యములు.

పైనం దెలుపంబడిన భగవద్గీతా శ్లోకములు బాబా ప్రబోధముల ననుసరించి యీ విషయము పాఠకులు గ్రహింపదగును. స్వార్థ ప్రయోజనాసక్తి - కర్మ ఫలాపేక్ష విడిచి, సర్వాంతర్యామియగు పరమాత్మను తలంచుచు ఆ తండ్రి ప్రీత్యర్థము మనమెట్లు కార్యముల నాచరింపందగును. మనము కావించు కర్మముల ఫలముతో మనకు సంబంధము లేదు. కర్మ ఫలత్యాగ రూపములగు మన తలంపులె మనకు విముక్తిం గూర్చును. నిస్వార్థ బుద్ధిగలిగి, కర్మఫలములను ఆసింపక నిరంతర మేదొక మంచిపని చేయువానిని ఆ యా సత్కర్మములు పవిత్రునిం గావించి భగవానుని కరుణకుం బాత్రునిం జేసి మహోన్నత స్థితికిం గొనిపోవును. అటుల నిస్స్వార్థ - నిష్కామ బుద్ధితో కర్మము లాచరించుచున్నను అవి సాంఘిక నైతిక ధర్మములకు విరుద్ధములుగ నుండరాదు. ఇటుల పరమాత్మయెడ అనన్య భక్తి కలిగి, సంకుచిత స్వార్థ కర్మఫలాపేక్షల త్యజించు జీవిని సకల కర్మబంధ విముక్తునిం గావించును.

భగవద్గీతలందుః దెలుపంబడిన నిగూఢార్థములను బాబా మనకు సుబోధ మగునటుల జేయుటకు "నీవు భుజించు సమయమున నన్ను

దలంతువా? నీదగ్గఱ నేనున్నది గుర్తించుదువా? నీ మొదటి ముద్ద నా కర్పించుదువా?" అను పలుకులతో నతి మనోహరముగ మనకు బోధపఱచినాడు.

ధనాపహారణమను నేరము మోపఁబడిన గుమాస్తాను దృష్టాంతముగఁగొని, యెట్టి పాపియైన దాను గావించిన నేరమునకు వాస్తవముగ పశ్చాత్తాపమొంది, భగవానుని త్రికరణశుద్ధిగ శరణొందెనేని, ఆ యా దుష్కర్మముల ఫలముల ధైర్యముతో నెదుర్కొనఁ జేవి, యిందే యీ పుట్టువునందే, సకల కర్మబంధ విముక్తిఁ బడయఁజాలునని బాబా మనకు బోధించినాఁడు.

9. శ్రీమద్భగవద్గీత – విభూతియోగము

అహమాత్మా గుడాకేశ సర్వభూతా శయస్థితః
అహమాదిశ్చ మధ్యంచ భూతానామంత ఏవచ. (10-20)

అర్జునా! ఎల్లభూతముల హృదయములందున్న ఆత్మను నేనే. సకల భూతముల ఆదిమధ్యావసానములు నేనే!

అధవా బహునైతేన కాజ్ఞానేన తవార్జున
విష్టభ్యాహ మిదంకృత్స్న మేకాంశేన స్థితో జగత్. (10-42)

అర్జునా! (నా విభూతినిఁగూర్చి యిది యని చెప్పనేల?) బహువిధములైన యిట్టి జ్ఞానము (ఎఱుక) తో నీకేమి ప్రయోజనము? ఈ సమస్త జగమును నా ఏకాంశముచేతనే నిలుపుకొనుచున్నాఁడను.

శ్రీ సాయీగీత : బాబా సహజ స్వభావ శక్తి-సామర్థ్యములు : నేను దైవమును (అల్లా) నేను మహాలక్ష్మిని- ఈ మసీదున గూర్చున్న నేను సత్యమును పలుకుదును. (సా. బో. 58)

నేను శ్రీకృష్ణుఁడను ... (సా. బో. 59)

నేను పర్వర్దిగర్ (దైవము) అగుదును. నేను షిరిడి యందును ఎల్లెడల నుందును. నా వయస్సు లక్ష సంవత్సరములు. (సా. బో. 62)

ఈ విశ్వము సర్వము నాయందున్నది. (సా. బో. 64)

నేను నిరాకారుడను. ఎల్లెడల నున్నవాడను. నేను ప్రతి వస్తువునందు నున్నవాడను. నేను ప్రతి పదార్థమున దాని కావల నున్నవాడను. నే నాకాశమునందు నిండియున్నవాడను. నీ దృష్టి గోచరమగునది సకలము నేనే. నేను చలింతును, కదలను. (సా. బో. 66)

వివరణము : ఈ సందేశము శ్రీకృష్ణభగవానుడు మనకు అందించిన శ్రీ సాయీబాబా అందించిన దొక్కటే. ఆది మధ్యాంతములందు పరిణామములు (మార్పులు) పొందు ఈ విశ్వమునందెల్లెడల - సకల స్థావర జంగమముల నధివహించు "విశ్వాత్మ" ఒక్కడే. ఆ పరమాత్మయే యీ విశ్వమును జాగ్రుతియై వీక్షించుచు, పోషించుచు ప్రవర్తింపజేయుచుండును. ఆ పరతత్త్వ విభూతియందు అల్పమో అధికమో ప్రతి వస్తువునందు ప్రకటమగుచునే యుండును. శోభితమునై, ఐశ్వర్య బలాదులుగలిగి యీ విశ్వమున గోచరించు వస్తువులు ప్రత్యేకించి ఆ విశ్వాత్మయొక్క అధిక తేజోంశ సంభవములుగ మనము భావించి సేవింపదగును.

కాని చిత్తశుద్ధిగలిగి యథార్థ జిజ్ఞాసగల సాధకున కీ ప్రతిబింబముతో నే క్షణమేనియు నిలువలేము. "విశ్వాత్మ కలడు. ఆతడే యీ సకల విశ్వము నావరించి, భరించుచున్నాడు. ఆ ప్రభువే యీ సర్వ విశ్వమునకు సకలము సమకూర్చుచున్నాడు" అను సత్య సిద్ధాంతమును సాధకుడు మనస్సునందు పాదుకొలుపుకొనదగును.

10. శ్రీమద్భగవద్గీత - విశ్వరూపసందర్శనయోగము

ఇహైకస్థం జగత్కృత్స్నం - పశ్యాద్య సచరాచరమ్ ।
మమదేహే గుడాకేశ యచ్చాన్యద్ద్రష్టు మిచ్ఛసి. (11-7)

ఓ అర్జునా ! కను, చరాచరాత్మకంబైన సమస్త జగమును, ఇంకను నీవేమిచూడ నభిలషించుచున్నాడవో వాని నన్నిటి నొక్కచోట నిక్కడఁజూడుము.

స్థానే హృషీకేశతవ ప్రకీర్త్యాజగత్ప్రహృష్యత్యనురజ్యతేచ
రక్షాంసి భీతానిదిశో ద్రవంతి సర్వేనమస్యంతిచసిద్ధ సంఘాః (11-36)

ఓకృష్ణా! నీయొక్క గొప్పకీర్తిచే జగత్తంతయు మిక్కిలి సంతసించుచు నీయందు మిక్కిలి అనురాగముపొందుచున్నది. రాక్షసులు భీతిచే నెల్లదిశలను పాఱిపోవుచున్నారు. సకలసిద్ధసంఘములు నమస్కృతులు గావించుచున్నవి.

అదృష్టపూర్వం హృషితోఽస్మి దృష్ట్వా
ప్రసీదదేవేశ! జగన్నివాస! (11-45)

మున్నెన్నఁడు చూడని రూపమును జూచి సంతోషించుచున్నాడను. భయముచే నామనస్సు చలించుచున్నది. ఓజగన్నివాసా! దేవ! దేవ! శ్రీకృష్ణ! నీపూర్వరూపమును మరలఁజూపి అనుగ్రహింపుము.

శ్రీసాయీగీత : ఈవిశ్వము సర్వము నాయందున్నది. (సా.బో.64)

నీదృష్టిగోచరమగునది సకలము నేనే ... (సా.బో.66)

బాలకృష్ణ గోవింద ఉపాసనీ ... బాబా! నిన్ను సందర్శించిన సకలదేవతలను సందర్శించినవాఁడనే (సా. బో.355)

"...... గవర్నరు బల్లెముఁజేఁబూని దాదాను (జి. యస్. ఖపర్డే) పొడువవచ్చెను. నేనాతని ప్రతిఘటించి తరిమివైచితిని. తుద కాతని సమాధాన పఱచితిని. నేనిక్కడ నుండనవరేని ఏల భయపడవలె ? (సా. బో. 83)

వివరణము :- శ్రీమద్భగవద్గీతలందు ఈ విశ్వరూప సందర్శన యోగమును ప్రతిపాదించు ఈయధ్యాయము ఉత్తమోత్తమము. జ్ఞాననేత్రమున అర్జునుఁడు చూడఁగలిగెను. సాధకుఁడు సద్భక్తిపూర్ణమగు బుద్ధితో చూడననుగ్రహింపఁబడుచున్నాడు. ఈదృశ్యము మనకమూల్య సారమును బోధించుచున్నది. ఈమనుష్య సందోహము యొక్క అకించనత్వము-భగవానుఁడు తనయొక్క విశ్వవ్యాపకత్వ

మును- సర్వైశ్వర్యత్వమును మనకన్నులకుఁ బొడగట్టఁజేయుచున్నాఁడు. ఆమహాప్రభువనుగ్రహించి, అవ్యాజకరుణాలేశము ప్రసరించినతప్ప, ఈమానవుఁడెన్ని విధముల కృషిచేసినను, ఆ సర్వేశ్వరునిఁజూచుటకుఁ జేరుటకు అర్హుఁడు కాఁడని యిట విశదమగుచున్నది.

ఒక చలనచిత్ర ప్రదర్శనమందు కనఁబఱచినటుల భారతయుద్ధ భూమినంతయు- ఈసకల విశ్వమును తన భక్తుఁడగు అర్జునుని దృష్టి పథమునకుఁగొనివచ్చుట- మనము సావధానముగ విచారించితిమేని, అర్జునునకు- తద్వారా మనకును “ఈ సమస్త విశ్వము తన ఇచ్ఛాను సారము ప్రవర్తించుచున్నదనియు, మనమేమి యెటులఁగావించుచున్నను. ఆభగవానుని చేతిలోని ఉపకరణములవలె ఆతండ్రి సంకల్పాను సారము ప్రవర్తించుచున్న వారమేయని- ఆస్వామి స్వాతంత్ర్యము- మనపారతంత్ర్యము మనకు బోధమగుచున్నది.

కాని, అత్యంతాద్భుతములను ప్రదర్శించు యీప్రబోధములు మనలను పిరికిపందలను గావింపనీయరాదు. సైన్యాధిపతిని అనుసరించు భటునివలె మనము మనస్వామి ఆజ్ఞాపించిన విధులను శక్తివంచన లేని విధమున నిర్వర్తించుటకు ఉత్సాహకరములగు బోధలుగవీనిని గ్రహింపవలయును. అర్జునుడు వాస్తవముగ యుద్ధకర్మమునకుఁ ప్రేరేచఁబడెను- మన యుద్ధరంగములును పలువిధములు అవి మన వెలుపల లోపల చెలరేగు యుద్ధసీమలు.

శ్రీసాయీనాథుఁడు ఉపాసనీ మహారాజునకు పెక్కు దృశ్యములఁగనఁబఱచెను. ఉపాసనీ బాబా తన ఆకారమును- కాలమేఘమువంటి నల్లనిరూపమును జూచెను. శ్రీసాయీశుఁడొక గుదియఁజేఁబూని ఆ నల్లని రూపమును చావమోదెను. ఉపాసనీభయభ్రాంతిఁ బొంది “బాబా! నన్ను చంపకుము- చంపకుము” అని యేడ్చెను, “ఆ చంపబడినది నీ పాపరూపము” అని బాబా అనునయించెను. సకల పాపవిముక్తినొందుటచే కాశీనాథ ఉపాసని పవిత్రుఁడై భగవదను

గ్రహమునకు పాత్రుండయ్యెను. ఉపాసనిని- అర్జునుడుగ భావించుడు! ఉపాసనియెదుట గోచరించిన నల్లనిరూపము అర్జునుని యెదుటబారులు తీర్చిన సేనలు. ఆదృశ్యమును గ్రహించుడు। శ్రీకృష్ణభగవానుఁడు తన భక్తుఁడగు అర్జునునకు అవ్యక్తమార్గమున బోధించినదే మనదేశ కాలపాత్రల పరిస్థితుల కనుగుణముగ బాబా బోధించినాఁడు.

అర్జునునకు భగవానుఁడు కనఁబఱచిన విశ్వరూపము "ఆమహా ప్రభువే యీవిశ్వమునంతట ఆవరించి యున్నవాఁడు" అనుమహాసత్యమును- (పరమార్థమును) బోధించుచున్నది. అర్జునుఁడు విశ్వాసము వహించి స్వానుభవమున, దెలిసికొని, వెలిడఁబలికినది గమనింపుఁడు! "ప్రసీద- దేవేశ! జగన్నివాస!" అని, ఆప్రభువు జగన్నివాసుఁడు. ఈవిశ్వమునకు నివాసస్థానము- ఋషులు- దేవతలు- మహాపురుషులు ఆతండ్రిని స్తోత్రములచే వినుతించు చున్నట్లును — ఈవిశ్వ సక్రమ ప్రవర్తనములందు- విశ్వ పరిపాలనమునందు విరుద్ధముగ భగవానుని ప్రతిఘటించు దుష్ట శక్తులనన్నిటిని ఆప్రభువెటుల విధ్వంసముచేయు చున్నది యీవిశ్వరూప సందర్శనము మనకు బోధించుచున్నది.

అర్జునుఁడు శ్రీకృష్ణభగవానుని "జగన్నివాస!" అని సంబోధించినట్లు బాలకృష్ణ గోవింద ఉపాసని (పూనాకళాశాలలోసంస్కృత భాషాచార్యుఁడు) శ్రీసాయిప్రభువును సందర్శించి "బాబా! నీవు సర్వేశ్వరుఁడవు. నీవు సర్వదేవతా స్వరూపుఁడవు. నిన్నుసందర్శించిన మాత్రమున సకల దేవతా సందర్శన భాగ్యము లభించినది." అని, విన్నవించుకొనినాఁడు.

సకలభయముల- ఆపదలనుండి బాబా తన భక్తులను రక్షింపఁ జాలిన సమర్థుఁడగుటచేతనే "నేనిక్కడనుండ నెవరేని ఏల భయపడ వలె?" అని పలుకఁజాలినాఁడు. చరిత్ర పునరావృత మగుచుండునని

తెలుపుటకే శ్రీకృష్ణభగవానుఁడు శ్రీసాయీనాథుఁడుగ అవతరించినాఁడు. సర్వేశ్వరుఁడు శ్రీకృష్ణభగవానుఁడుగ గీతలందు బోధించిన విషయములనే మరల ఆసర్వస్వామి శ్రీసాయీబాబాగా నవతరించి, తన భక్తులందఱకు అనుభవరూపముగ ఆబోధలను విశదపఱచినాఁడని ఎల్లరు గ్రహింపఁదగును.

11. శ్రీమద్భగవద్గీత - భక్తియోగము

మయ్యావేశ్య మనోయేమాం నిత్యయుక్తా ఉపాసతే
శ్రద్ధయా పరమోపేతా స్తేమేయుక్తతమామతాః (12-2)

మనస్సునాయందు నిలిపి, నిత్యయుక్తులై మిక్కిలి శ్రద్ధతో నన్నుపాసించు వారు యోగిపుంగవులని నా అభిప్రాయము.

యోనహృష్యతి నద్వేష్టినశోచతి నకాంక్షతి
శుభాశుభపరిత్యాగీభక్తిమాన్యః సమేప్రియః (12-17)

హర్షము ద్వేషము దుఃఖము కోరికలేనివాఁడు మంచిచెడులను రెంటిని పరిత్యజించునట్టి భక్తుఁడు నాకుప్రియమైనవాఁడు.

సమశ్శత్రౌచమిత్రేచ తథా మానావమానయోః
శీతోష్ణ సుఖదుఃఖేషు సమస్సంగ వివర్జితః (12-18)

శత్రులందు మిత్రులందు గౌరవమున అగౌరవమున చలివేడుముల సుఖదుఃఖముల సమబుద్ధికలిగి (దైవమునకంటె) ఇతరములందు సంగములేనివాఁడై

తుల్యనిందాస్తుతిర్మౌనీ సంతుష్టో యేనకేనచిత్
అనికేతః స్థిరమతిర్భక్తిమాన్ మే ప్రియో నరః (12-19)

నిందించిన స్తుతించిన సమముగ భావించి, మౌనియై దేనవైనను తృప్తినొంది, ఒక నెలవులేనివాఁడై, స్థిరమైన బుద్ధిగల నాభక్తుఁడు నాకు ప్రియమైనవాఁడు.

శ్రీసాయీగీత :- సా. బా. :- నీతలంపులకు నన్నెకైక లక్ష్యముఁ జేసికొంటివా నీవు పరమార్థముఁ బడయఁగలవు. చలింపని శ్రద్ధతో నన్నుఁజూడుము! నేను నిన్నుఁజూతును. చతుర్విధ సాధనములతో ఆరు శాస్త్రములతో నీకు అవుసరములేదు. గాఢమైన విశ్వాసముతో (శ్రద్ధతో) నీగురువును విశ్వసింపుము. అదిచాలును. (సా. బో. 137)

సా. బా:- కావున సకల కామితముల పరిత్యజించి, సకలమున అధివసించియున్న దైవమునందు నీ మనస్సును నిలువుము. మనస్సు ఆవిధముగ కేంద్రీకరింపఁబడిన గమ్యము సిద్ధించును. (సా. బో. 138)

సా. బా:- అతఁడు నాకు విరోధియని యెవరినిగూర్చియు పలుకకుము. ఎవఁడు ఎవనికి శత్రువు? ఎవనియెడలను ద్వేష భావమును నీహృదయమునఁ జేరనీయకుము. (సా. బో. 110)

సా. బా:- ఇతరులతో కలహింపకుము. ఇతరులునిందించిన ఓర్పువహింపుము. శాంతవచనములు పలుకుము. ఇది సుఖప్రాప్తికి మార్గము. ఇతరులు-ప్రపంచము తల్లక్రిందులు కానిమ్ము, దానిని నీవు పాటింపక, ముక్కుసూటిగ నీ మార్గమునఁబొమ్ము (సా.బో. 140)

సా. బా: మన తలంపులను ఆయన కధీనములఁ గావించి ఆయన మనలనిలుపఁదలఁచిన విధమున నిలుచుటకు సంతృప్తినొందుదము. "అల్లారఖేగా వైసా రహేనా". ప్రాప్తించిన దానిని స్వీకరింపుము. సంతృప్తి సంతోషములఁ బొందుము (సా. బో. 267)

వివరణము : భక్తిమార్గమున (యోగమున) గాఢము-అప్రతి హత మైన విశ్వాసము-స్థిరత్వము - ధ్యాననిష్ఠ అవసరము. ప్రభువునందు అచంచల విశ్వాసము సంపాదించు కొనవలయును. ఎట్టి విషమ పరీక్షయందైన ఆ విశ్వాసమును సడలనీయకుండుటయే కాక స్వామి పాదపద్మముల యందు దానిని కేంద్రీకరించ వలయును. అదియే యుత్తమోత్తమ భక్తియని చెప్పఁబడును. ఇట్టి స్థానమును జేరుకొనఁగల సాధకులు ప్రభువు దృష్టియందు "ఉత్తమ యోగవిత్తములు"- యోగిశ్రేష్ఠులు. అట్టి నిర్వంచిత - నిశ్చల ప్రేమికుల భక్తిని ప్రాకృత విషయము లేవియును లోభపఱుపఁజాలవు. వారు సుఖదుఃఖాది ద్వంద్వములందు సమబుద్ధి వహింపఁగలరు. ఎవరి యందును ద్వేషబుద్ధినిఁజూపరు. ప్రపంచమునఁబోలుచు మంచిచెడుగులకు వేనికిని అధీనులుకారు. అట్టివారే దైవభక్తి ప్రపూర్ణులని- ఏకాంతభక్తులని చెప్పఁదగినవారు.

బాబా తన ఆశ్రితులను అట్టిభక్తి నభ్యసింపుఁడని పలుమాఱులు బోధించినాఁడు. శ్రీ సాయీశు నందు భక్తి కామనాశూన్యముగ నుండవలయును. ఆ తండ్రియే తనబిడ్డల "యోగక్షేమము"ల భారము వహింతునని శపథముఁజేసినాఁడు. అట్టి నిష్కామ నిశ్చలభక్తితో బాబాను సేవించితిమా - సాధన చతుష్టయము-ఆరు శాస్త్రముల నభ్యసింప వలసిన పనిలేదు. మన దృఢభక్తి బలముననే తక్కిన శాస్త్రమార్గానుయాయుల నధిగమించగలము. ప్రాపంచక విషయలంపటులమై, పెలికిమాత్రము భక్తి ప్రదర్శించితిమా_అది ఆత్మవంచనము (తన్నుతానే వంచించుకొనుట) అని బాబా తెలిపినాఁడు పామరులైన లోకులను వంచింపఁగలమేమోకాని, హృదయస్థుఁడు-సాక్షియైన ఆ స్వామిని వంచింపలేముగదా ! బాబా మన వలన కోరునది సకలవాంఛా పరిత్యాగము. సకల భూతాంతర్యామి

రైన శ్రీవాసుదేవ సాయీప్రభువునందు మనస్సును కేంద్రీకరించుట మాత్రమే.

మనకు దృగ్గోచరములగు సకల జీవములందు తానధివసించి యున్నటుల తన భక్తులకు బాబా అనుభవరూపమున ప్రదర్శించినాఁడు. అటుల ప్రదర్శించుట ఐంద్రజాలికునివలె తనశక్తిని జనసమూహమునకుఁ బ్రదర్శించు కాంక్షతో కాదు. తన బిడ్డలు చిలుకపలుకులవలె శాస్త్ర ప్రవచనములఁబలుకుకొనుచు సంతృప్తినొందుట మాత్రమే కాక, వారివారి అనుభవములందు తమ గురుదేవుఁడగు శ్రీ సాయీనాథుఁడు సర్వభూతాంతర్యామియే అను ఎఱుకను దృఢముగ పాదుకొనఁజేయుటకే. అదియే శ్రీసాయీ అవతారమునఁగల ప్రత్యేకత-మహత్త్వము-నని పాఠకులు గ్రహింపఁదగును. బాబా పలుకునది చాల స్వల్పము. గీతా ప్రబోధములను అనుభవరూపమునఁదన ఆశ్రితులు గ్రహించి నిత్యాచరణమునందుంచుకొనుటకు తగిన అవకాశములను-సంఘటనములను ఆ తండ్రి కల్పించువాఁడు.

ఆధ్యాత్మిక జీవనమొక మహాసంగ్రామ మనఁదగును. వివిధ శత్రుసైన్యములను ఈ వ్యక్తి యెదుర్కొన వలయును. విశ్వామిత్ర మహర్షి యొక్క వృత్తాంతమే యిందుకు నిదర్శనము. మేనకయెదుటఁబోడమగా కామమునకు లోగినాఁడు. తరువాత ఊర్వసి తన సౌందర్యవిలాసములచే నా మహర్షిని ఆకర్షించి, తన వైవసముఁజేసికొన యత్నించగా, క్రోధమునకులోఁగి ఆమెను శపించి, ఆ క్రోధకారణమున తాను పెద్దకాలము కావించిన తపఃఫలితమును గోల్పోయినాఁడు. భగవానుఁడు గీతలందు "ఇట్టి కామక్రోధాదులకుఁ బాల్పడక దూరముగఁ దొలఁగవలయునని సాధకులకు బోధించినాఁడు. శ్రీ సాయీనాథుఁడును తనబిడ్డలకు బోధించినదియునిదియే. వీనిని

(కామాదులను) ప్రతిఘటించుటకేకైకమార్గము సకలభూతాంత ర్యామియగు శ్రీసాయీకృష్ణ భగవానునం దేకాంతభక్తిని పెంపొం దించుకొనుటయే. నిందావమానాదులను పొందినపుడు ప్రతీకార వాంఛయేఅత్యధికముగ అంతర్బహిశ్శత్రువుల నుద్దీప్తులంగావించును. సాధకుండు సమానబుద్ధిఁగలిగి అట్టి వానిని తన జీవితమున పాటింపక (లెక్కింపక) నిలువగలుగుటయే తుది విజయమునకు రాజమార్గమై యున్నది. అనఁగా సుఖదుఃఖాది ద్వంద్వములను సహింపఁగల సాధకు నకు జయము సత్యముగఁజేకురును. అట్టిదానిని 'సమానము' అనిన- 'క్షమ'-అనిన, "అపకారమునకుపకారము" అనిన అట్టిస్థితికి ఏపేరు పెట్టిన లోపము లేదు. ప్రపంచ దృష్టియందు తొలుత వాఁడు పరా జితుఁడుగఁగనఁబడినను ఆసమానము-ఓర్పు - వానిని తుదకు విజయ వంతుని గావించును. సత్యముగ భగవద్భక్తుఁడైన వాఁడు తన ప్రభువును-గురుదైవమును, సర్వత్రజూడఁగలఁడు. ఆకారణమున దేనిని ద్వేషింపఁడు. ఏ జీవియందును పగఁబూనఁడు. దేనికిహానిఁ గలిగింపఁగోరఁడు,

12. శ్రీమద్భగవద్గీత - క్షేత్రక్షేత్రజ్ఞవిభాగయోగము

> ఇదంశరీరం కౌంతేయ క్షేత్రమిత్యభిధీయతే
> ఏతద్యోవేత్తితం ప్రాహుఃక్షేత్రజ్ఞఇతితద్విదః (13.2)

అర్జునా ! ఈ శరీరము "క్షేత్రము" అనిచెప్పఁబడును. ఇట్టిదేహరూప మైన క్షేత్రమును తెలిసికొనఁజాలిన వానిని "క్షేత్రజ్ఞుఁడు" అని ప్రాజ్ఞులు పలుకుదురు.

> క్షేత్రజ్ఞం చాపిమాం విద్ధిసర్వక్షేత్రేషుభారత
> క్షేత్రక్షేత్రజ్ఞ యోర్జ్ఞానం యత్తత్ జ్ఞానం మతంమమ (13.3)

ఈ ప్రపంచమునగల క్షేత్రములందు నన్ను క్షేత్రజ్ఞునిఁగఁ దెలిసి

కొనుము. ఇట్టి క్షేత్రము - క్షేత్రజ్ఞుని (శరీరము - ఆత్మను) గూర్చిన ఎఱుకయే "జ్ఞానము" అనినాతలంపు.

పురుషః ప్రకృతిస్థోహిభుంక్తే ప్రకృతిజాన్‌గుణాన్
కారణంగుణ సంగోఽస్యసదసద్యోనిజన్మసు. (13-2)

పురుషుఁడు ప్రకృతియందుండుటచే ఈ ప్రకృతి జనితములైన గుణములను (సత్వరజస్తమో గుణములను వానికి సంబంధించిన విషయములను) అనుభవించుచున్నాఁడు. ఇట్టిగుణ సంసక్తి (విషయాసక్తి) ఉత్తమ నీచగర్భముల జనించుటకు కారణమగుచున్నది.

ఉపద్రష్టాను మంతాచభర్తా భోక్తామహేశ్వరః
పరమాత్మేతి చాప్యుక్తోదేహేఽస్మిన్పురుషఃపరః (13-22)

ఈ శరీరమునం దధివసించిన శ్రేష్ఠుఁడగు పురుషుఁడు ఉపద్రష్ట (సాక్షి) అని, అనుమతించువాఁడు- అని, భరించువాఁడు-అని, ఆనందించువాఁడు- అని, మహాప్రభువు-అని పరమాత్మ అనియు పిలువఁబడు చున్నాఁడు.

యఏవంవేత్తి పురుషం ప్రకృతించగుణైస్సహ
సర్వథావర్తమానో ఽ పినసభూయో ఽ భిజాయతే (13-23)

ఈవిధమగు పురుషుని గుణసహితమగు ప్రకృతిని (బాగుగ) తెలిసికొనఁజాలినవాఁడు సర్వవిధముల ప్రవర్తించుచున్నను అతఁడు మరల జన్మించఁడు.

సమంసర్వేషు భూతేషుతిష్ఠంతం పరమేశ్వరమ్
వినశ్యత్స్వవినశ్యంతం యఃపశ్యతి సపశ్యతి (13-28)

సకల భూతములందు సమగతిని అధివసించి యున్నవాఁడును - దృగ్గోచరములగు తనువులు నశించుచున్నను తానుమాత్రము నశింపక

యుండువాఁడునగు పరమేశ్వరుని జూచువాఁడే (లెస్సగ) చూచువాఁడు-ఎఱుకగలవాఁడు.

శ్రీసాయిగీత :- (సగుణతత్త్వమున) కర్మకారణమున బద్ధుఁడనై ఒక దేహమునఁ జేరితిని నాపేరు దేహి... (సా. బో. 119)

మనమెవరము ? అని విచారణ చేసికొనవలయును. (సా. బో. 120)
నీవెవరవో ఆలోచించుకొనుము... (సా. బో. 121)

నాభక్తుఁడు నీయందు-తనయందు-సకలభూతములందు నన్ను గుర్తించును. సకలమును తనగురువుగఁ జూచును వాఁడు. నా అను భావమును (సాదృశ్యమును) పొందును. (సా. బో. 18)

వివరణము : స్థూల సూక్ష్మాది (భౌతిక మానసికాది) శరీరములు కలవనియు, వీనికంటక, వీనికంటెఁ ప్రత్యేకమైన ఆత్మకలదని, మన మందఱము గ్రంథములవలన, అనుభవజ్ఞులవలన వినియే యున్నారము. ఈ విషయమున నెట్టి సందేహము లేదనియు నెఱుగుదుము. దీనికి విరుద్ధముగఁ బలుకువారలను గూర్చి పరిహసింతుము. కాని, యిందుఁ గల చిత్రమును గమనింపుఁడు ! మన అనుభవములో మాత్రము "దేహాత్మబుద్ధి" (దేహమేనేను అనుబుద్ధి) వహించి, కామాదులకు లోగుచుందుము. ఈ బాహ్యదృష్టికి ప్రపంచమున గోచరించు సౌందర్యదేహాదులే యీ కాంతాదులు కారనియు, తదంతర్భూతమును-సూక్ష్మాతి సూక్ష్మమై మనదృష్టికి గోచరమగు ఈశ్వరాంశము గలదని యెఱుఁగఁగలవారు ఎందఱుకలరు? మనము మిక్కిలి ప్రేమించి లాలించు బిడ్డల సుకుమారతనువులఁగని, అవివాస్త్రవముగ నిప్పుడిప్పుడే నవీనముగ ప్రయాణము సాగించిన పథికులు ఆదేహములందున్న వారని గ్రహింపఁగలవారెందఱు మనలో గలరు ? మనల నావరించియున్న యీ విశ్వముయొక్క యదార్థస్థితిని గ్రహింపఁ గలుగుటే "జ్ఞానము" అని భగవానుఁడు గీతలందుఁ దెలిపినాఁడు.

ఈ క్షేత్రము పాంచభౌతిక మిశ్రితమైన యీవిశ్వమువలె- పంచభూతాత్మకమైన యీ దేహమును వాస్తవముగ నెఱుఁగ జాలిన వాఁడు 'పురుషుఁడు'-అనియుఁ జెప్పఁబడుచున్నాఁడు. ఈ క్షేత్రము- ప్రకృతి ; ప్రకృతి యందధిష్ఠించియున్న పురుషుఁడు సాక్షియై, సకలమును జూచుచుండును. ఈ తనువును ఆయా వ్యాపారములందుఁ బ్రవర్తింపజేయుచు, పోషించుచు, ఇంద్రియములద్వారా ఆయా సుఖ దుఃఖాదుల ననుభవింపఁ జేయుచుండును. ఆతఁడే మహాప్రభువు-పర మాత్మ-ఈవిషయముఁ దెలిసికొనఁజాలినవాఁడు బంధవిముక్తుఁడగును. ఆతఁడీసకల విశ్వస్థితియందు సుస్థిరము-అప్రతిహతమైన ఆత్మజ్యోతిని వీక్షింపఁ జాలును. కాని, దేహాత్మబుద్ధి గలవాఁడు-దేహమే తానని భ్రమ పడువాఁడు పలువిధములైన ఆశలకు లోఁగి వివిధ కర్మముల నాచరించుచు వానిచే బంధింపఁబడి, తత్ఫలానుభవమునకై మఱల మఱల జన్మించుచుండును. చూడుడు ! చిన్నపిల్లలకు బోధించు విధమున బాబా మనకుఁ దెలియఁజెప్పిన పలుకులను గమనింపుడు ! "కర్మకారణముగ-నేను (ఫలాపేక్షతో) కావించిన కర్మములవలన ఈ దేహమునఁ బ్రవేశించితిని. నాపేరు "దేహి" (దేహముకలవాఁడు) అని మహదర్థనిగూఢమైన యొకచిన్న వాక్యములో బాబా తెలిపినది గ్రహింపుడు ! మనమెవరమో ! మనము చూచుకొనవలయును. "నీవెవఁడవో ఆలోచించుకొనుము" అనిబాబా మనకుఁ దెలిపి నాఁడు.

జ్ఞాని- పరమాత్మ నెల్లెడలవీక్షింపఁజాలును. ఆ కారణమున బాహ్యరూపములఁ గని భ్రమనొందఁడు. నిరంతరాభ్యాస వైరాగ్య ములవలన మానవుఁడీ 'యెఱుక'ను బడయఁగలఁడు. అటులనుట దేహ పోషణాదుల విషయమై నిర్లక్ష్యము వహించుట యనితలంపరాదు. స్వపర సంబంధములైన విధుల నిర్వర్తించుట యందు నిస్స్వార్థబుద్ధితో

త్యాగనిరతితో తెన్నగ జాగరూకత కలిగి, దృష్టిమాత్రము సర్వాంతర్గతుండైన పరమాత్మయందు నిలుపనేర్వవలయును. ఇదిమిక్కిలికష్టమైన పరిశ్రమయే. సందేహము లేదు. కాని, యీ ప్రయత్నము మానవుఁడు ఎప్పుడైనను ప్రారంభింపవచ్చును. ఆ మహాప్రభువు కరుణాలేశమున సాధకునకు జయములభించితీరును.

13. శ్రీమద్భగవద్గీత-గుణత్రయ విభాగయోగము

సత్త్వం రజస్తమ ఇతిగుణాః ప్రకృతిసంభవాః
నిబధ్నంతి మహాబాహో దేహేదేహిన మవ్యయమ్. (14-5)

అర్జునా! ప్రకృతివలన కలిగిన సత్త్వము-రజము-తమము అనుగుణములు అవ్యయుడైన ఈదేహిని దేహమునందు బంధించుచున్నవి.

తత్ర సత్త్వం నిర్మలత్వాత్ప్రకాశక మనామయం
సుఖసంగేన బధ్నాతి జ్ఞాన సంగేన చానఘ! (14-6)

వీనిలో సత్త్వగుణము నిర్మలమగుట నిద్రిపకాశకము, అనామయము (చెలువులేనిది) అగును. ఇది సుఖసంసక్తి చేత-జ్ఞానసంగమమున జీవిని బంధించును.

రజో రాగాత్మకం విద్ధి తృష్ణా సంగ సముద్భవం
తన్నిబధ్నాతి కౌంతేయ కర్మ సంగేనదేహినమ్. (14-7)

రాగాత్మకమైన రజోగుణము ఆశతో కూడినదని తెలిసికొనుము. ఇది యీ దేహిని కర్మముల నాచరించుటయందు సంసక్తి గలుగఁజేసి బంధించుచుండును.

తమస్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినామ్
ప్రమాదాలస్య నిద్రాభిస్తన్ని బధ్నాతి భారత. (14-8)

కాని, అజ్ఞాన జనితమైన తమోగుణము సకల దేహధారులను అజాగ్రత-అలసత-నిద్రలచే బంధించుచుండును.

మాం చయో ఽ వ్యభి చారేణ భ క్తియోగిన సేవతే
స గుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే. (14-26)

అర్జునా! ఎవఁడు నిశ్చలమైన భక్తియోగముచే నన్ను సేవించునో అతఁడీ గుణములమూఁటిని అతిక్రమించి బ్రహ్మమును పొందుటకు సమర్థుఁడగును.

శ్రీ సాయీగీత: ఈ శుద్ధ చైతన్యము త్రిగుణములద్వారా మువ్విధ ములు విభజింపఁదగును. అవి 1. పారమార్థిక సత్యము. 2. వ్యావహారికసత్యము. 3 ప్రాతి భాసికసత్యము అని. దేహమునకు బాల్య-యౌవన-వార్ధక్యములనఁబడు మూఁడు స్థితులున్నట్లు ఈసత్యమునకు మూఁడు స్థితులుగలవు. "పారమార్థికస్థితి" యందున్నవాఁడు (సత్పురుషుడు) ఆ సత్యము సత్యముగ-భేదరహితముగఁ జూచును. శాస్త్రానుగుణముగ సకలము నాచరించును. "వ్యావహారికస్థితి" యందున్నవాఁడు (మంచివాఁడు) శాస్త్రబోధనల ననుసరించును-కాని, ప్రతిపదమున భేదమును పాటించుచు, మంచిని మాత్రము స్వీకరించుచు, చెడును త్రోసివేయుచుండును. ఇక "ప్రాతిభాసికస్థితి" యందున్న వాఁడు (మూఢుడు) సత్యమును, యథార్థముగఁగాని, ఉన్నది ఉన్నట్లుగాని చూడక భేదమును తారుమారుగఁ జూచును. (మంచిని చెడుగ-చెడును మంచిగ) వ్యావహారిక స్థితిలోని వానికి వ్యతిరేకముగ పాటించును. కాని ఆత్మ (బ్రహ్మము) ఈ మువ్వురస్థితి యందు సమానమే (సా. బో. 125)

వివరణము : మనము నిరంతము ఆత్మ పరీక్ష చేసికొందుమేని మన మానసికస్థితి - స్వభావములచే నుత్థానపతనములఁ బడుచున్నారమని యెఱుఁగఁగలము. ఒకసమయమున సూకరోచితమైన బుద్ధితో ప్రవర్తించుచుందుము. మఱొకవేళ పశుప్రాయమై అదుపులేని కామక్రోధాదులతో ప్రవర్తించుదుము. మఱొకతఱి, సాధు సత్పు

రుషులవలె యోగ్యములగు శాంతిక్షమలు గలిగి వర్తింతుము. బాబా ఈ త్రివిధస్థితులు 'అజ్ఞానవశతనున్న బాల్యమునకు ప్రతినిధియై కామోద్రేకమైన యౌవనదశకు, వివిధానుభవములచే శాంతివిజ్ఞానములం బడయజాలిన వార్ధక్యదశకుం జక్కగంబోల్చినాఁడు. ప్రతి జీవియు ఈ త్రివిధములగు గుణములం గలిగియున్నవాఁడే కాని, యొక్కొక్క జీవియందొక్కొక్క గుణము ప్రధానమై ప్రకాశించుచుండును.

ఈ విశ్వాత్మకమగు ప్రకృతి యందీ త్రివిధములగు గుణములు (సత్వరజస్తమములు) మూలాధారములై యున్నవి. క్రిందటి అధ్యాయమున 'క్షేత్రజ్ఞుఁడు'- అని తెలుపఁబడిన 'ఆత్మ'-త్రిగుణరహితుఁడు ఈ త్రివిధములైన గుణములే ఆత్మను లోభపఱచి, దేహమునఁజేర్చి, యందు బంధించినది. ఎఱుక గలిగిన యోగి వీనిని గ్రహించి, జీవితమున నిర్లిప్తాస్థితి వహించును. సుఖదుఃఖ జయాపజయాదులందు పొంగని-క్రుంగని-సమత్వ బుద్ధిని సంపాదించుకొనుచు నీ త్రిగుణముల కతీతుఁడై ప్రవర్తించును.

సమర్థ సద్గురు దేవుఁడగు శ్రీసాయినాథుని ధ్యాన శ్లోకమును గమనింపుఁడు !

బ్రహ్మానందం-పరమ సుఖదం-కేవలం-జ్ఞానమూర్తిం
ద్వంద్వాతీతం-గగనసదృశం-తత్వమస్యాది లక్ష్యం
ఏకం-నిత్యం-విమలమచలం-సర్వధీ సాక్షిభూతం
సాయినాథం-త్రిగుణరహితం-సద్గురుం (త్వాం) తంనమామి.

శ్రీసాయినాథుఁడు ద్వంద్వాతీతుఁడు. త్రిగుణరహితుఁడు. అని యిందుఁ దెలుపఁబడినది. శ్రీకృష్ణ భగవానుఁడీ త్రిగుణముల నతిక్రమించుట కొకైక రహస్యమార్గము శ్రీభగవానుని అనన్యభక్తిని సేవించు టొక్కటియె-యని తెలిపినాఁడని సాధకులు గ్రహింపఁదగును.

14. శ్రీమద్భగవద్గీత-పురుషోత్తమప్రాప్తియోగము

అధశ్చోర్ధ్వం ప్రసృతాస్తస్య శాఖా గుణప్రవృద్ధా విషయ ప్రవాళాః !
అధశ్చ మూలాన్యను సంతతాని కర్మానుబంధీని మనుష్యలోకే (15 2)

గుణములచే నభివృద్ధినొందుచు విషయములను చివుళ్లుగలిగి, శాఖలను క్రిందఁబైనఁ బ్రసరింపఁజేయుచు కర్మానుబంధములగు మూలములు క్రింద మనుష్యలోకమున వ్యాప్తమగుచున్నవి (సంసారవృక్షము)

శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః
గృహీత్వైతాని సంయాతి వాయుర్గంధానివాశయాత్ (15-8)

ఆత్మ (ఈశ్వరుఁడు) శరీరమున జేరునపుడు-విడుచునపుడు వాయువు ఆయాస్థానములనుండి (పుష్పాదులనుండి) వాసనలను(సుగంధదుర్గంధములను) గొనిపోవునట్లు వీనిని (ఆరు-మనస్సు, జ్ఞానేంద్రియములను) గొనిపోవును.

సర్వస్యచాహం హృదిసన్నివిష్టో మత్త స్మృతి ర్జ్ఞానమపోహనంచ
వేదైశ్చ సర్వై రహమేవవేద్యో వేదాంతకృద్వేదవిదేవ చాఽహమ్. (15-15)

నేను సకలభూతహృదయులనున్నవాఁడను. జ్ఞప్తి-జ్ఞానము. అజ్ఞానము నావలననే కలిగినది. సకల వేదములచేత తెలిసికొనఁదగినవాఁడను నేనే! వేదాంతకర్తను నేనే. సకలవేదముల నెఱిగినవాఁడను నేనే. శ్రీ సాయిగీత : పర్యవసానమున - చేతనాఽచేతనములందన్ని రూపముల దైవము చూఁడబడుచున్నాఁడు. భగవానుఁడు కలఁడు. దైవము లేని స్థానము విశ్వమునందెందును లేదు. ఈ సకలమునం దావరించి యున్న ఈశ్వరుని కనుగొని గుర్తింపనీయని "మాయా" ప్రభావమును మాడుము! నేను-నీవు-ఈ విశ్వమున సకలము ఈశ్వరుని అంశమై యున్నారము. ఆ మహాప్రభువులోని భాగములము.

(సా. బో. 122)

మీరెక్కడనైన యుండుడు. మీరేమైనను కావింపుడు. ఇది సర్వకాలముల జ్ఞప్తియుందుంచుకొనుఁడు! మీరు తలంచునది-పలుకునది-కావించునది నేనెల్ల వేళలఁ దెలిసికొనుచుందును. (సా. బో. 406) అంతట కాకా మహాజని - హ. సీ. దీక్షిత్తు ఈ విషయమును గూర్చి కలియఁబలుకుకొని, వందలమైళ్లదూరమున నేమి జరుగుచున్నది-పలుకఁబడుచున్నది సకలమును బాబా తెలిసికొనఁగలడని వారు గుర్తించిరి.
(సా. బో. 407)

దేవుఁడు అంతదూరమున నున్నాఁడా? ఆతఁడు ఆకాశముపైన లేఁడు. పాతాళముక్రింద లేఁడు. ఎల్లప్పుడు ఆతఁడు నీ దగ్గఱనే యున్నాఁడు. ఆయనను వెదకుటకు నీవెక్కడకుఁబోవుచున్నావు?
(సా. బో. 151)

వివరణము :- భగవానుని అవతారములన్ని ప్రవర్తించుచున్నను ప్రపంచమున బహువిధములగు వ్యసనములు పొడచూపుటకు కారణము ఆపరమేశ్వరుని అపారకరుణయందు విశ్వాసము లేకపోవుటయే యని గుర్తింపదగును. దైవము తన అవ్యాజ కరుణాప్రవాహము నెల్లెడ ప్రవహింపఁజేసి, సముద్ధరింతునని ప్రతిజ్ఞ జేసి తెలుపుచున్నను పలువిధములైన దుఃఖములు-కష్టములు ఈ ప్రపంచమునఁ బొడముటకు కారణమేమో - ఏ విధములైన బాధలేల కలుగుచున్నవో విచారించుదము.

ఈ జీవకోటిపై భగవానునకుఁగల ప్రేమను గూర్చి సందేహింప వలసిన పనిలేదు. కాని, ఆ తండ్రి మనయెడఁ జూపు ప్రేమకు తుల్యము గాక పోయినను ఆ ప్రేమలో సహస్రాంశమైన ఆ దైవమునందుఁ గలిగియున్నవారమా? ఆ మహాప్రభువు ఎల్లెడ నెల్ల వేళల మనలోపల-వెలుపలఁగలడని గుర్తింపఁ గలుగుచున్నవారమా? అని మనలో మనము ప్రశ్నించుకొనవలయును. మన పిల్లలకు చిలుక పలుకులవలె

మనము బోధించు ఈ ప్రాథమిక సత్య సూత్రములను మనదైనందిన జీవనమున-నిత్యకార్యాచరణమున విస్మరించుటయే మనము కావించు లోపమని తెలిసికొనవలయును. శ్రీకృష్ణభగవానుఁడు తెలిపిన విషయమే తానెల్లెడనుండి, మనము తలంచు తలంపులను, పలుకు పలుకులను, కావించు పనులను, గమనించుచునే యున్నవాఁడనని బాబా పలుమాఱులు పలికినాఁడు - పలుకుట మాత్రమేకాదు - ఈ విషయము ప్రత్యక్షర సత్యమని కోకొల్లలగు సందర్భముల తనబిడ్డల అనుభవములందు వ్యక్తపఱచినాఁడు.

చెడు తలంపులు మనమనస్సునఁ బొడమిన - కటువులగు పలుకులు మననోటనుండి వెడలిన, తగనిపనులు చేసిన మనము 'శ్రీ సాయీ ప్రేమి' యగువానికి అనుచితమగు రీతినిఁ ప్రవర్తించుచున్నవారమని యెఱుఁగవలయును. మనము బాబా సముక్షమున నున్నవారముగ గుర్తించి, అట్టి అవినీతి ప్రవర్తనములకు లోఁగరాదు. "నీవు తలంచునది - పలుకునది - చేయునది యెల్లవేళల నీ చెంతనేయుండి గమనించుచున్నవాఁడను. అని బాబా తనఆశ్రితులగుబిడ్డలకు బోధపఱచిఁనాడు. పెడదారులఁ ద్రొక్కనున్న 'సాఠే' మొదలగు భక్తుల యెదుట ప్రత్యక్షముగఁ బొడమి తన సర్వవ్యాపకత్వమును ప్రదర్శించి వారలను దుష్పథముల నుండి తప్పించినాఁడు. ఈ విషయములను మనము విస్మరింపక ఆచరణమునందుంచుకొని, బాబాను అనుసరించితిమేని, భగవానుని కరుణా ప్రశంసలను గూర్చి నిరంతరము చెప్పుకొనుచుందుమేకాని, వ్యసనములఁ గూర్చి తెలుపుకొనునట్టి దుర్గతులు మనకు దాపరింపవు

వాయువు పుష్పాదులనుండి సువాసనలఁ గొనివచ్చు విధమున తానుభగవానుఁడనని, అపార- అవ్యాజప్రేమ- సర్వజ్ఞత్వాది సకల

శక్తి సంపదలను గూర్చుకొని అవతరించినవాఁడనని, శ్రీసాయీమహా ప్రభువు మనకు పలుమాఱులు విస్పష్టముగఁ దెలిపినాఁడు. ఈ ఒక్క తలంపే మనలను త్రేడ పఱచి సముద్ధరింప సమర్థమైనది. ఇట్టి తలఁపు మన ఆచరణ రూపమున పెంపొంది శ్రీ సాయీ అనుసరణము నద్యోతకము కావలయును.

15. శ్రీమద్భగవద్గీతామృతము - దైవాసురసంపద్విభాగ యోగము

అభయం సత్త్వ సంశుద్ధిః జ్ఞానయోగ వ్యవస్థితః
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయస్తప ఆర్జవమ్. (16-1)

అభయము-హృదయ పవిత్రత-జ్ఞానయోగమునందు చలింపని స్థితి-దానము-ఇంద్రియనిగ్రహము - ఫలత్యాగరూపమైన కర్మాచరణము - శాస్త్రాధ్యయనము-తపస్సు-ఋజుభావము కలిగియుండుట.

అహింసా సత్య మక్రోధ స్త్యాగ శ్శాంతి రపైశునమ్
దయా భూతేష్వలోలుప్త్వం మార్దవం హ్రీర చాపలమ్ (16-2)

(త్రికరణములనే జీవిని) హింసింపకుండుట-సత్యము పలుకుట - క్రోధము లేకుండుట-త్యాగనిరతి-శాంతి కలిగియుండుట-కుటిల స్వభావము లేకుండుట-సకల భూతములందు దయ కలిగియుండుట-దురాశ లేకుండట - మృదుభావము-సిగ్గు (చెడుపనులయెడ) కలిగియుండుట - చపలత్వము లేకుండుట.

తేజః క్షమాధృతిః శౌచమద్రోహోనాతి మానితా
భవంతి సంపదం దైవీ మభిజాతస్య భారత. (16-3)

తేజము-సహనబుద్ధి-ధైర్యము-పవిత్రత - ద్రోహచింతన లేకుండుట - అభిమానము (గర్వము) లేకుండుట-ఇవి అన్నియును అర్జునా! దైవీ సంపదతో జనించిన వానికి ప్రాప్తించును.

దంభో దర్పోఽభిమానశ్చ క్రోధః పారుష్యమేవచ
అజ్ఞానం చాభిజాతస్య పార్థ సంపద మాసురీం. (16-4)

పార్థ! డాంబికము-దర్పములు-పలుకుట-స్వాభిమానము-క్రోధము-పరుషవచనము - అజ్ఞానము మొదలగునవి ఆసురీ సంపదతో జనించిన వానికిఁగలుగును.

దైవీ సంప ద్విమోక్షాయ నిబధ్నా మాసురిమతా
మాశుచః సంపదం దైవీమభిజాతోఽసిపాండవ. (16-5)

ఓ పాండవోత్తమా! దైవీసంపదవలన బంధవిముక్తి (మోక్షము) కలుగును దైత్యసంపద బంధము గలిగించును. నీవు దైవీసంపదతో జనించినవాఁడవు కావున విచారపడకుము!

శ్రీసాయిగీత :- సా. బో:- (సన్న్యాసియైన దేవదాసుతో) వైరాగ్యమును పాదుకొలుపుకొనుము ××× మోహము సుఖము మొదలగు ఉపాధులను త్యజింపుము. భగవానుని ధ్యానింపుము. అజ్ఞానమును నిర్మూలింపుము. కామమును జయింపలేని వానికి దైవప్రాప్తి లేదు. దైవసాక్షాత్కారముఁబడయఁజాలడు. (సా.బో. 204)
సా. బో:- సత్సంగమము - మంచివారితో సాంగత్యము శ్రేయము- అది మేలుఁగూర్చును. దుస్సంగమము- చెడ్డవారితోడి చెలిమి హాని. అది కీడుకలిగించును. కావున ప్రయత్నపూర్వకముగ దుస్సాంగత్యము విడనాడవలయును. ×××

దాంపత్య సుఖముపొందుట ధర్మసమ్మతమే. కాని కామమునకు బానిసీఁడుకాఁదగదు. కామలంపటులకు ముక్తి దుర్లభము. ××× కోరికలను అధీనమునందుంచుకొనవలయును. అవి నీకు లొంగి యుండవలయునుగాని, నీవు వానికి లోఁగియుండఁదగదు. నీ అంతశ్శత్రువులను (కామక్రోధాదులను) మితిమీఱనీయక నీవు ఉపయోగించుకొనుము.

కామము - ధర్మపత్నీ విషయమున క్రోధము - నీదుప్రవర్తనము నెడ, లోభము-దైవనామస్మరణమున మోహము - ముక్తి విషయమున, మత్సరము-చెడ్డపనులయెడ-కలవుము. మదము ఎన్నడును తగనిది- వర్జింపుము- (సా. బో. 313)

వివరణము :- పైరులను పెంచఁజూచు కృషీవలుఁడు కష్టములను బాధ్యతలను సహించి వహించవలయును. పైరులకు హానికలిగించు కలుపులను పెకలించుచు వేరుపురుగులను చీడపురుగులను రూపుమాపవలయును. ఆవిధముగ ఆధ్యాత్మిక కృషీవలుఁడు సాధకుఁడు ద్వివిధములగు బాధ్యతల సహించవలయును. దైవీసంపదలగు సద్గుణములను పెంపొందించుకొనవలయును. ఆసురీ సంపదలగు దుర్గుణములను రూపుమాపవలయును.

ప్రతివ్యక్తియు ఈ ద్వివిధములగు (దైవి-ఆసుర) సంపదలతో జనించును. కాని వాని హెచ్చుతగ్గులను ప్రమాణములు ద్యోతకములగును. కొందఱయందు దైవీసంపద లతిశయించియుండును- మఱికొందరయందు ఆసురీ సంపదలధికమై తోఁచును. ఆధ్యాత్మిక పథగామి ఉన్నతస్థానము- పరంధామముఁజేరుకొనుటకు ఉత్తమ గుణములను దైవీసంపదలను పెంపొందించుకొనుచు అధః పతనము కలుగఁజేయు ఆసురీ సంపదలగు దుర్గుణములను రూపుమాపుకొనవలయును. "దైవసంపద్విశేషుఁడవగు నీవు విచారపడవలసినపనిలేదు" అని భగవానుఁడు అర్జునునకు బోధించినాఁడు, మనమెంతెంతవనుక దుర్గుణములను నిర్మూలించి సద్గుణములను పెంపొందించుకొందుమో-మనమంతంత వనుక ఆధ్యాత్మిక పథమున పురోగమించుచుందుము.

దుర్గుణములు మానవుని ఆధ్యాత్మిక జీవనమున నెట్లు హానికలిగించుచున్నవో తెలుపుచు, ఆ దుర్గుణములను సైతము-పంటకావు కలుపు మొదలగువానిని నిర్మూలించి, వానిని పైరునకెట్లు ఎరువుగాఁ

గల్పించుకొనుచున్నాఁడో ఆ విధముగ వానిని (క్రోధాదులను) ఆధ్యాత్మిక జీవనములకు - దైవీసంపదకు దోహదపడుఁగూర్పువానిగ పరిణమింపఁజేసికొనుమని బాబా అతి నిగూఢముగ మనకుఁ దెలిపినాఁడు (సా. బో. 150) "చంపువాఁడె రక్షించువాఁడు - రక్షించువాఁడె చంపువాఁడు" - [ఆసురీ సంపదలగు దుర్గుణముల నిర్మూలించువాఁడె దైవీసంపదలను రక్షించుకొనువాఁడు. ఆసురీ సంపదలగు దుర్గుణములను రక్షించుకొనువాఁడై దైవీసంపదలగు సద్గుణములను చంపుకొనువాఁడు అని భావము]

11. శ్రీమద్భగవద్గీత - శ్రద్ధాత్రయ విభాగ యోగము

దేవద్విజ గురు ప్రాజ్ఞ పూజనం శౌచమార్జవమ్
బ్రహ్మచర్య మహింసాచ శారీరం తప ఉచ్యతే. (17-14)

దేవతలను, బ్రాహ్మణులను, గురువులను, ప్రాజ్ఞులను పూజించుట, పవిత్రత, ఋజుప్రవర్తనము, బ్రహ్మచర్యము, అహింస, అనునవి శరీర సంబంధమగు తపము లని చెప్పఁబడును.

అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితంచయత్
స్వాధ్యాయాభ్య సనంచైవ వాఙ్మయం తప ఉచ్యతే (17-15)

ఇతరులకు కష్టము కలిగించని విధమునఁ బలుకుట-సత్యము- ప్రియము-హితమునైన పలుకులు పలుకుట, వేదాధ్యయనమును నవి వాగ్రూపమగు తపమగును.

మనఃప్రసాద సౌమ్యత్వం మౌనమాత్మ వినిగ్రహః
భావసంశుద్ధి రిత్యేత త్తపోమానసముచ్యతే. (17-16)

మనోనైర్మల్యము- మార్దవము- మౌనము, నిగ్రహము భావసంశుద్ధి కలిగియుండుట మానసిక తపమనఁబడును.

శ్రద్ధయా పరయాత ప్తం తత్త్రివిధం నరైః
అఫలాకాంక్షి భిర్యుక్తైస్సాత్త్వికం పరిచక్ష్యతే. (17-17)

ఫలకాంక్షవదలి, మిక్కిలి శ్రద్ధతో యోగి జనులచే కావింపఁబడు ఈ త్రివిధములైన (కాయికవాచక మానసికములైన) తపస్సులు సాత్వికములు అని పేరొ్కనఁబడుచున్నవి.

దాతవ్యమితి యద్దానం దీయతేఽనుపకారిణే
దేశేకాలే చ పాత్రే చ తద్దానం సాత్వికం స్మృతమ్. (17_20)

దేశకాలపాత్రము నెఱిఁగి, యీయఁదగినదియని తెలిసికొని, తిరిగి మేలుచేయలేనివాని కొసంగఁబడుదానము "సాత్వికము" అని పలుకఁబడును.

ఓమ్తత్సదితి నిర్దేశో బ్రహ్మణ స్త్రి విధః స్మృతః
బ్రాహ్మణాస్తేన వేదాశ్చ యజ్ఞాశ్చ విహితాః పురా. (17_23)

ఓమ్_తత్_సత్ అని ముప్పిధముల బ్రహ్మము నిర్దేశింపఁబడుచుండును. పూర్వము వీనివలన బ్రాహ్మణులు _ వేదములు _ యజ్ఞములు సృజింపబడినవి.

తస్మాదో మిత్యుదా హృత్య యజ్ఞదాన తపః క్రియాః
ప్రవర్తంతే విధానోక్తాస్స తతం బ్రహ్మవాదినమ్. (17-24)

కావున ఆస్తికులగు మహాత్ములు వేదవిధానోక్తములగు యజ్ఞములను_ దానములను- తపములను "ఓమ్" అని ఉచ్చరించుచు కావించుచుందురు.

తదిత్య నభిసంధాయ ఫలం యజ్ఞతపః క్రియాః
దానక్రియాశ్చ వివిధాః క్రియంతే మోక్షకాంక్షిభిః. (17-25)

మోక్షమును కాంక్షించువారు ఫలమునందు కాంక్షవదలి "తత్" అని యుచ్చరించుచు పలువిధములైన యజ్ఞములను, తపములను, కర్మములను దానములను కావించుచుందురు.

సద్భావే సాధు భావేచ సదిత్యేత త్ప్రయుజ్యతే
ప్రశస్తే కర్మణి తథా సచ్ఛబ్దః పార్థ యుజ్యతే. (17-26)

"శాశ్వతము" అను భావమున- "మంచి" అను భావమున "సత్" అను పదము ప్రయోగింపఁబడును. కావున అర్జునా! ప్రశస్త కర్మములు 'సత్' అను పదముచేఁ దెలుపఁబడుచున్నవి.

యజ్ఞే తపసి దానేచ స్థితిః సదతి చోచ్యతే
కర్మ చైవ తదర్థీయం సదిత్యేవాభి ధీయతే. (17-27)

యజ్ఞములందు తపములందు దానములందు స్థిరతను (నిలుకడను) "సత్" అని పలుకఁబడును. దైవము (కొఱకు) నుద్దేశించి కావింపఁబడు కర్మమును "సత్" అని పేర్కొనఁబడును.

శ్రీ సాయిగీత :- సా. బా :- మృత్యుంజయు ప్రీతి కొఱకు "రామ విజయము" ఇక్కడ (మసీదునందు) పఠించుచుండుము. (సా. బో. 190)

సా. బా:- ఇతరులయొక్క శ్రమగాని, ధనముగాని ఉచితముగ స్వీకరింపకుము. దీనిని నీ జీవిత నియమముగ పాటింపవలయును.

(సా. బో. 226)

సా. బా:- (దేవదాసుతో)×× భగవానుని ధ్యానించుము. అజ్ఞానమును నిర్మూలింపుము (సా. బో. 204)

సా. బా:- (నానాసాహెబ్ చందోర్కర్‌తో)×××. నానా! ఎవరేని ఏమేని యాచించిన నీ శక్తికొలఁది సమర్పింపుము. ఆ యాచకుఁడు దానితో తృప్తినొందక అధికముగ యాచించినా సౌమ్యముగ "వీలుకాదు"- అనుము. ఆగ్రహోద్రగుఁడవై నీ యధికార దర్పమును ఆ బిచ్చగానిపై ప్రకటింపకుము. (సా. బో. 307)

వివరణము (ఎ) (14-15-16-17 శ్లోకములు): శ్రీ మద్భగవద్గీతలందు తదితర శాస్త్రములందు మనోవాక్క్రియాదుల విషయమున నియమము ముఖ్యమని తెలుపఁబడినది. దానివలన ఆధ్యాత్మిక శక్తిసంపదలు పెంపొందును. ఈ యుపాధిరూపములగు మన శరీరములు వివిధములగు తత్త్వముల కూడలిగ్గానై యున్నవి. త్రివిధములగు ముఖ్య భాగ

ములుగ నివి విభజింపఁబడినవి. 1) భౌతిక [పంచభూతమయ] 2) మానసిక [మనోమయ] 3) ఆధ్యాత్మిక [విజ్ఞానమయ] ములుగ విభజింపనగును. ఆధ్యాత్మిక పథమునమనకు తోడ్పడువారలైన - సాధు సత్పురుషులను సేవించుట - బ్రహ్మచర్యము - సర్వభూత హిత రతి- ఋజుప్రవర్తనము మొదలగునవి శారీర తపములుగఁ దెలుపఁబడినవి.

మన మనః ప్రకటనమే మనవాక్కు. మన ప్రవర్తనమునను చక్కబఱచు మనఃప్రసాద సౌమ్యత్వములు సత్యప్రియ హితకరములైన వాక్కులు - వేదాధ్యయనము - నిరంతర పరాత్మధ్యానము- సమత్వము-దయ- మానము- ఇత్యాదులు వాఙ్మానసములగు తపస్సుగఁ దెలుపఁబడినది. పైన, తెలుపఁబడిన నాలుగు శ్లోకములు శారీర వాచక మానసిక తపములుగను ఆధ్యాత్మిక జీవనమును పెంపొందించునవిగఁ దెలిసికొనఁదగును. సాధకుఁడైన ఆశ్రితుఁడు ఎంత తెలివికలవాఁడైనను గురువైనవాఁడు బోధాచరణములందు సర్వసమర్థుఁడు కానిచో ఆ ఆధ్యాత్మిక పథమును విశదపఱచుచు తన ఆశ్రితు నా మార్గమున నడిపింపఁజాలఁడు. ఈ పవిత్రాచరణములచే- అనగా పైనఁదెలుపఁబడిన త్రివిధములగు తపస్సులచే "గురువు" అగువాని జీవితము పూర్తిగ పరిణామమొందవలయును. అట్టివాఁడు మాత్రమే తన ఆశ్రితుని చక్కదిద్ద సమర్థుఁడు.

శ్రీ సాయీనాథుని జీవితము ఈ ఆధ్యాత్మిక పథమునందు- భగవద్గీతలందుఁ దెలుపబడిన విధమున సంపూర్ణముగ పరిణతి నొందినది. బాబా, దానవిషయమునఁగూడ స్వాభిమానదంభ గర్వాదులను త్యజించి చేయఁదగునని బోధించినాఁడు. శ్రీసాయీ ప్రభువు తన ఆశ్రితులఁ జక్కదిద్దు విధానములు ఆయా భక్తుల అనుభవముల నెఱుఁగవలసినవే కాని, వివరింపసాధ్యములు కావు. వివిధావకాశములఁ గల్పించి, పెక్కు దృష్టాంతరములు ప్రదర్శించి, పలుకులు బోధలతోఁ

గాక అనుభవపూర్వకముగ ఈ ఆధ్యాత్మిక ప్రవర్తనము బాబా తన భక్తులకు సమకూర్చినాడు. భగవద్గీతయందు తెలుపబడిన బోధలను బాబా తన అంకిత సంతతికి స్వానుభవపూర్వకముగ విశదపఱచినాడు.

బి] (23-24-25-26-27 శ్లోకములు) శ్రీ సాయిగీత :-

సా. బా:- (జగత్ సృష్టిక్రమము)- ప్రథమమున ఓమ్‌కారము. ఓమ్‌కారము నుండి భావకారము.........(సా. బో. 147)×××. ఆత్మనివేదనము. దైవమునకు సంపూర్ణ శరణాగతి (ప్రపత్తి) చేయుము...
[సా. బో. 123-
×××అది అఖిల విశ్వమునకు మూలకారణము తదంతర్గతసారము]

ఆధారమునగును. సృష్టి, స్థితిలయములకది ఏకైక పదము. అది మనకుం దెలిసియుం దెలియంబడక యుండును. శుద్ధ చైతన్యము విధమిది-యని పలుకనలవికాదు. కాని, ప్రతిక్షణమున నీయునికి యందది ద్యోతకమగుచుండును. అదిలేని తావులేదు. దానికి రూపములేదు. అది రంగు ఆకారములేని వాయువును పోలియుండును. దాని యునికి విషయమున సందేహములేదు. శుద్ధచైతన్యమే "బ్రహ్మము"- అనంబడును. బుద్ధిమంతులు దానిని "బ్రహ్మము"- అనుపేరనుపాసింతురు. అట్లగుట వారు "బ్రహ్మవిదులు" అనంబడుచున్నారు. తరు జంతుమానవాది సకలజీవములు దానియందే యున్నవి. కనుటకు- తాకుటకు ఎఱుంగుటకు అది మూలకారణము. అనేకులకేది యేకైక మూలము. అది సకలమున వ్యాపించియున్నది. అది సత్-చిత్-ఆనందము (సచ్చిదానందము) సత్యము- జ్ఞానము- ఆనందము- ఏకము అగుచున్నది. మనమందఱము అదియే దానినుండి మనము వేఱుగలేము(సా. బో. 125)

(బి) వివరణము :- ఎల్ల శ్రుతులు- స్మృతులు "ఓమ్‌తత్ సత్" అను సూత్రముతో ముగియుచున్నవి. మాండుక్యోపనిషత్తు మొదలగు

ఉపనిషత్తులు ఇతరశాస్త్రములు ఈ ఏకాక్షరమైన ప్రణవమును గూర్చి వివరించుచు ఈ సకల వ్యక్తా౽వ్యక్త ప్రపంచము సర్వ చేతనా౽చేతనములు ఈ సకలవిశ్వము ప్రణవాంతర్గతముగఁ దెలుపు చున్నవి. ఈ సకలమున కతీతమై జ్యోతిర్మయము- విశ్వవ్యాప్తము- అగోచరము అచింత్యమును అగువస్తువు (దైవము) యొక్క రూపము శబ్దముగ (సామాన్యులకు బోధనార్థము) యీ ప్రణవము- ఓమ్‌కార ముగ భావింపఁబడుచున్నది. ఆకారణముననే సకల యజ్ఞదానతపః క్రియాదులు ప్రణవము "ఓమ్"కారముతో ప్రారంభింపఁబడు చున్నవి. ఆ కారణముచేత బాబా సూక్ష్మముగ మొదట "ఓమ్" కారము అని తెలిపినాఁడు. 'తత్' లేక అది అను శబ్దముపైన బోధ నార్థమై వివరింపఁబడిన బ్రహ్మమును సూచించుచున్నది. మనము కావించు కర్మములన్నియు ఆపరతత్వమున కధీనములై యున్నవని, ఆపరతత్వముచే ప్రేరితములై కావింపఁబడుచున్నవను సత్యమును మనకు నిరంతరము తెలుపుచు నిమిత్తమై వివిధ యజ్ఞ తపోదానాదు లను మోక్షము నర్థించువారమైతిమని ఈ'తత్' శబ్దము నుచ్చరించుచు నాచరింపఁదగునని తెలుపఁబడినది.

కాని ప్రేమాత్మకమగు ఉత్తమోత్తమ యజ్ఞమును ఆత్మ నివే దనము (ప్రపత్తి) అని బాబా మనకెఱుకపఱచినాఁడు. అంతకంటె మించిన శ్రేష్ఠమైన యజ్ఞము (కర్మము) మఱియొకటిలేదని గ్రహింపఁ దగును.

"సత్" స్వభావము బాబా పైనఁ దెలిపిన విధమున అది యీ సకలవిశ్వముయొక్క సకల సారము, మూలకారణము- పరిధి- యని నిరూపింపఁబడుచున్నది. ఇంతకుమించి దీనినిఁగూర్చి చెప్పవలసిన పనిలేదు.

17. శ్రీమద్భగవద్గీత - మోక్షసన్న్యాసయోగము

చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః
బుద్ధియోగము పాశ్రిత్య మచ్చిత్తః సతతంభవ (18-57)

నిర్మలమైన మనస్సుతో సకల కర్మములను (ఫలమును) నాయందు లెస్సగ నిలిపి, నన్నే పరమగతిగ విశ్వసించి, బుద్ధియోగమును సమాశ్రయించి (సదసద్వివేకము గలిగి) నిరంతరము నీ మనస్సును నాయందు నిలుపుము.

మచ్చిత్తస్సర్వ దుర్గాణి మత్ప్రసాదా త్తరిష్యసి
అథచేత్త్వమహంకారా న్న శ్రోష్యసివినఙ్క్ష్యసి. (18-58)

నాయందులగ్నమైన మనస్సు గలవాఁడవై నా అనుగ్రహమున సకల దుర్గములను (కష్టములను) అతిక్రమింపగలవు. అటులగాక దురహంకారమున నా మాటలు (బోధ) వినలేని నీవు చెడుదువు.

మన్మనాభవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు
మామేవైష్యసి సత్యంతే ప్రతిజానే ప్రియోఽసిమే. (18-65)

నీమనస్సు నాయందు నిలుపుము. నాయందు భక్తిగలిగి యుండుము. నాప్రీతికై (ఫలమునాకు సమర్పించుచు) కర్మములను జేయుము. నాకు నమస్కృతులర్పింపుము. సత్యముగ నన్నే పొందగలవు. ప్రతిజ్ఞాపూర్వకముగ నీకుఁ దెలుపుచున్నాఁడను. నాకు నీవు ప్రియుఁడవు.

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ
అహంత్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః (18-66)

సకలకర్మ (ఫలముల) ములను, సకలాశ్రయములను పరిత్యజించి, నన్నొక్కనినే శరణమొందుము. నేను సకల పాపములనుండి నిన్ను విముక్తుని గావింతును. ఏమాత్రము వ్యసనమొందకుము.

శ్రీసాయిగీత : నన్ను ధ్యానించుచు, నా నామము స్మరించుచు నా లీలలను గుర్తించుచుండు నతఁడు నాఅనుభవము పొందఁగలఁడు. వాని సకల కర్మములు విడిపోవును. నేనెల్లవేళల వానిచెంతనే యుందును.

(సా. బో. 10)

అనన్యభక్తితో నన్నుచింతించుచు నన్ను శరణొందిన వానికి నేను ఋణపడినఁవాఁడను. నాతలనైన వెచ్చించి వానిని రక్షించి తీరుదును.

(సా. బో. 13)

నిందువఁనన్ను నాకర్షించి నాయందు విశ్రమించువాఁడు తన దేహమును గూర్చియేని, తన ఆత్మను గూర్చికాని, భయపడవలసిన పని లేదు. నన్నొక్కనినే చూచుచు. నన్నుగూర్చియేవినుచు, పలుకుచు, నాయందే భక్తిపలుఁవువాఁడు (చైతన్యమును) దైవమును పొందును. నిత్య శుద్ధ బుద్ధునిగ నన్ను సేవించువాఁడు నన్నుజేరును. (సా బో.20)
నన్ను శరణొంది సేవించు వారిని శుభ్రసిద్ధ మార్గమున నడిపించి, గమ్యముఁజేర్చుటకు నేను ఎల్లవేళల జీవించియే యున్నవాఁడను.
నీ సకల సంకల్పములకు నన్నేకైక లక్ష్యము జేసికొంటివేని నీవు పరమార్థముఁ బడయఁగలవు నన్నుజూడుము. నేను నిన్నుజూతును.

(సా. బో. 19)

వివరణము :- శ్రీమద్భగవద్గీతలు విశ్వజనాదరణీయ మగుటకుఁ గారణము "సంపూర్ణ శరణాగతిఁ జేయు నేజీవినేని సర్వవిధముల ఇహపరముల రక్షింతును"- అని భగవానుఁడు అభయమిచ్చుటయే. భక్తి యొక్క పరాకాష్ఠయే సంపూర్ణ శరణాగతి. అదియే ఆత్మార్పణము - ప్రపత్తి- అను పేరుఁబలుకఁబడును. త్రికరణశుద్ధిగ భగవానుని పద. కమలముల సంపూర్ణశరణాగతిఁ జేసినజీవి తన అహంతను- భేదబుద్ధిని పరిత్యజించి పరమాత్మ నెఱుఁగఁజాలి దైవమునందు లయమొందును

భగవద్గీతలలోని సారాంశమిదియే. కాని, యీ కారణమును పురస్కరించుకొని, యెవరును తన విద్యుక్తధర్మములను కర్మములను త్యజించుట తగదని గీతాప్రబోధముల వలన మనము గ్రహింపవలయును. విధివిహిత కర్మములను ప్రతిమానవుఁడాచరించి తీరవలయును. భగవానుఁడే తనచే ఆయా కర్మములను కావింపఁజేయుచున్నవాఁడని భావించి, ఆయా కర్మఫలమును మాత్ర మీశ్వరార్పణము చేయవలయును.

ఈ సందేశమునే బాబా మనకందించుట మాత్రమే కాదు, నేటికి నిఁకనాటికిఁ దన ఆశ్రితులకీ ప్రబోధము వారివారి అనుభవముల ద్వారా లెస్సగ బోధపడునట్లు చేయుచున్నాఁడు. చేయగలఁడు శ్రీ సాయీనాథుఁడు తన్ను ధ్యానించుచు, తన బోధలను ఆచరణపూర్వకముగ పాటించు భక్తులకిహపర సుఖసంతోష సంతృప్తి శాంతులను ప్రసాదించితీరుదును- అని విస్పష్ట ఫణితిని అభయమిచ్చుచున్నాఁడు.

శ్రీమద్భగవద్గీతలలోని బోధలే శ్రీ సాయీ ప్రభు ముఖోద్గతములగుటఁజేసి శ్రీకృష్ణుఁడుగ అవతరించిన భగవానుఁడే శ్రీ సాయీబాబాగా అవతరించి భగవద్గీతలందు దాను గావించిన అభయప్రదానములను మరల తన భక్తులకు అనుభవరూపమున బోధపఱచుచున్నాఁడని మనము గాఢముగ విశ్వసింపవలయును.

శ్రీ సాయీకృష్ణార్పణమస్తు !

ఓమ్ తత్ సత్

శ్రీ సాయీనిలయ ప్రచురణములు

1.	"ఏమీ! నిన్నుపేక్షింతునా!" శ్రీ షిర్డీసాయిబాబా జీవితచరిత్ర [పునర్ముద్రణ కావలసియున్నది]	
2.	శ్రీసాయీ అనుసరణము [,,]	
3.	శ్రీసాయిబాబా పూజా స్తవములు 88 పుటలు	రు. 5-00
4.	శ్రీరామా! ఆపదుద్ధారకా! (శతకము)	రు. 1-00
5.	శ్రీహనుమాన్ ఛాలీసా	రు. 1-00
6.	శ్రీసాయి దేవ శతకము	రు 1-00
7.	శ్రీవెంకటేశ్వర సుప్రభాతగీతములు; శ్రీలక్ష్మీనారాయణ స్తోత్ర మంజరి	రు. 3-00
8.	శ్రీభగవద్గీతామృతము	రు. 12-00
9.	సాయిబాబా కూడా దేవుడేనా? ఉన్న దేవుళ్ళు చాలరా? (సందేహనివృత్తి)	రు. 8-00
10	శ్రీసాయీ సుభాషితములు	రు. 8-00
11.	శ్రీహనుమ గీతికాతారావళి	రు. 1-00
12.	శ్రీసాయీనాథ బోధామృతము 432 పుటలు (డెమ్మీ)	రు 20-00
13.	శ్రీకరావలంబ స్తోత్ర కదంబము	రు. 5-00
14.	గోమాతృస్మృతి	రు 1-00
15.	నా సాయి (180 పుటలు) డెమ్మీ	రు. 15-00
16.	శ్రీసాయీ శతకము	రు 1-00
17.	శ్రీకృష్ణకర్ణామృతము; సందేశము	రు. 10-00
18.	శ్రీసాయీనాథకరావలంబ స్తోత్రము	రు. 1-00
19.	శ్రీఉమామహేశ్వర స్తోత్రము (ఉచితము)	———
20.	శ్రీ సాయీ రామ శతకము	రు. 1-00
21.	సాయీ మననము	రు. 10-00
22.	శ్రీచిద్విలాస శతకము	రు. 1-00
23.	శ్రీకృష్ణసాయీ గీతామృతము	రు. 10-00

[ప్రతులకు ప్రచురణకర్తకు వ్రాయండి]